నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
బుధవారం | 18 మార్చి 2026 | పేజీలు 8



## ముస్లింల సంక్షేమానికి పెద్దపీట

### ఆర్థిక ఇబ్బందుల్లోనూ బడ్జెట్లో రూ.6,090 కోట్లు కేటాయింపు

### ఇమామ్‌లు, మౌజామ్‌లకు గౌరవ వేతనాలు, బకాయిలు రూ.45 కోట్లు విడుదల

### ఇఫ్తార్ విందులో మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ముస్లిం మైనారిటీల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా మంగళవారం సింగరాయ కొండలో ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి మంత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మంత్రి స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఈ ఏడాది బడ్జెట్లో ముస్లింల సంక్షేమానికి రూ. 6,090 కోట్లు కేటాయించాం, ఇమామ్‌లు, మౌజామ్‌లకు గౌరవ వేతనాలు పెండింగ్ బకాయిలు మిగతా 8లో

# దివ్యాంగులకు ఉగాది కానుక

- ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి శ్రీకారం
- జిల్లాలో వందలాది మంది దివ్యాంగులకు ప్రయోజనం
- సహాయకులకు 50 శాతం రాయితీ రాష్ట్ర వ్యాప్తంగా అమలు
- నేడు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రారంభం
- జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో ప్రారంభించనున్న ఎమ్మెల్యేలు

సూర్యప్రతినిధి, ఒంగోలు

జిల్లాలోని దివ్యాంగులకు పెద్ద ఊరట కలిగించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు ప్రారంభించనున్నారు. ఉగాది కానుకగా తీసుకొచ్చిన ఈ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని 11.16 లక్షల దివ్యాంగులు లబ్ధి పొందనుండగా, జిల్లాలో వందలాది మందికి ప్రయోజన కలగనుంది. 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారికి ఈ సదుపాయం వర్తిస్తుంది. వారితో పాటు వచ్చే సహాయకులకు 50 శాతం టికెట్ రాయితీ కల్పించనున్నారు. ప్రారంభోత్సవం అనంతరం సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ తదితరులు దివ్యాంగులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, అనంతరం వారితో ఆత్మీయంగా భోజనం చేయనున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కూడా బుధవారం ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రజా ప్రతినిధులు దివ్యాంగులతో కలిసి బస్సు ప్రయాణం చేసి, వారితో భోజనం మిగతా 6లో



రాష్ట్రంలోని దివ్యాంగుల జీవనోపాధి, స్వావలంబనకు కొత్త దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు ప్రారంభించనున్నారు. ఉగాది కానుకగా తీసుకొచ్చిన ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని సుమారు 11.16 లక్షల దివ్యాంగులు ప్రత్యక్షంగా లబ్ధి పొందనున్నారు. అదేవిధంగా సహాయకులతో కలిపి మొత్తం 12.76 లక్షల మందికి ఈ పథకం ప్రయోజనం చేకూరనుంది.

# 'మార్పు కోసం అందరూ కలిసి పనిచేశారు'

- మీ సేవలను ప్రజలు గుర్తు పెట్టుకుంటారు
- రాబోయే రోజుల్లోనూ నగర అభివృద్ధికి అంతా కలిసి రావాలి
- ఒఎంసి పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పిలుపు
- అభివృద్ధికి అందరూ కష్టపడి పనిచేశారని ఎంపి మాగుంట కితాబు
- ముగిసిన పాలకవర్గ సభ్యుల పదవీకాలం, కార్పొరేటర్లను ఘనంగా సన్మానించి, విడ్కోలు పలికిన నేతలు, ఒఎంసి ఉద్యోగులు
- ఒంగోలులో ఒకేరోజు రూ.18 కోట్ల విలువైన పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- ఒంగోలు నగర సమగ్రాభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నామని ఉద్ఘాటించిన ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: "గడిచిన 19 మాసాల కాలంలో ఒంగోలు నగరంలో మార్పు కోసం జరిగిన కృషిలో కార్పొరేటర్లంతా కలిసి పనిచేశారు. మీ సేవలను ప్రజలు గుర్తు పెట్టుకుంటారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు, రాబోయే రోజుల్లోనూ నగర అభివృద్ధికి మీరంతా సలహాలు, సూచనలు అందించాలి. మీ ఇబ్బందులు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకురండి. వాటి పరిష్కారానికి నేను సహకారం అందిస్తా"అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు అన్నారు. ఒంగోలు నగరపాలక సంస్థ పాలకవర్గ సభ్యుల పదవీ కాలం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణంలో కార్పొరేటర్లకు సన్మానం, వీడ్కోలు, గ్రూపు ఫోటో దిగే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ కుమార్‌లు పాల్గొని కార్పొరేటర్లను ఘనంగా సన్మానించి, విడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మిగతా 6లో



## ఒంగోలు సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి

### రూ.18 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

### ముఖ్యఅతిథులుగా ప్రారంభించిన ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే జనార్ధన్

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరపాలకసంస్థ పాలకవర్గ సభ్యుల పదవీకాలం మంగళవారంతో ముగిసిన నేపథ్యంలో ఒంగోలు నగరంలో మంగళవారం ఒక్కరోజే రూ.18 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఒంగోలు ఎంపీ మాగుం శ్రీనివాసులురెడ్డితో కలిసి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఒంగోలు నగర అభివృద్ధికి ఈ కార్యక్రమాలు ఒక మైలు రాయిగా నిలిచాయి. ముందుగా 8వ డివిజన్ తూర్పు క్రిస్టియన్ పాలెంలోని కమ్యూనిటి హాలుకు రూ.13 లక్షలతో నిర్మించిన ప్రహారిగోడను ప్రారంభించారు. 7వ డివిజన్ కమ్మపాలెం ప్రాంతంలో మెయిన్ రోడ్డు నిర్మాణం, అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, స్మశాన వాటిక అభివృద్ధి పనులకు రూ.8.68 కోట్లతో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. 48వ డివిజన్ దిబ్బల రోడ్డులో రూ.25 లక్షలతో నిర్మించిన డీజే పార్క్‌ను ప్రారంభించారు. 49వ డివిజన్ సాగర్ లాడ్జి నుండి సిఎంఆర్ షాపింగ్‌మాల్ మీదగా పోతురాజుకాలువ వరకు రూ.1.90 కోట్లతో సీసీ డ్రైన్ మిగతా 8లో


8 లో...

## ఫ్లెక్సీలు చించడం వైసిపికి అలవాటే

## మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యత

### ఇఫ్తార్ విందులో ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్, కలెక్టర్ రాజాబాబు, ప్రజాప్రతినిధులు



8 లో...

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# మరుగుదొడ్లు త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ప్రజల సౌకర్యార్థం కలెక్టరేట్ ఆవరణలో నిర్మిస్తున్న సామాజిక మరుగుదొడ్లు త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ ఆవరణలో నిర్మిస్తున్న సామాజిక మరుగుదొడ్ల భవన సముదాయాన్ని కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. కలెక్టరేట్ కు వచ్చే ప్రజల కొరకు సామాజిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సామాజిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నామన్నారు. స్వచ్ఛభారత్



కార్పొరేషన్ నుంచి రూ.21లక్షలు, డి ఎం ఎఫ్ నిధి నుంచి రూ.9 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. రూ.30 లక్షల నిధులతో నిర్మిస్తున్న 20 మరుగు దొడ్లు, 20 యూరినల్స్, సింక్ లు, కొళాయి కనెక్షన్లు, నీటి వసతి సౌకర్యాలను ఆయన పరిశీలించారు. పురుషులు, స్త్రీలకు వేర్వేరుగా మరుగుదొడ్లు, యూరినల్స్ ఏర్పాటు చేయడాన్ని పరిశీలించిన ఆయన ప్రహరీ గోడ నిర్మించాలని ఆదేశించారు. భవన సముదాయంలో ఎగ్జిస్టెడ్ ఫ్యాన్లు, వంటి తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. భవన సముదాయానికి బోర్డు, ప్రహరీ గోడ వెలుపల వైపు చిత్రాలు వేయించాలని, వారంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్డబ్ల్యు ఎస్ ఎస్ఇ అనంతరాజు, డీఈ, ఎఇ, గుత్తేదారుడు, తదితరులు ఉన్నారు.



## గ్యాస్ గోడౌన్లలో తహసీల్దార్ తనిఖీ

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామం లోని శ్రీనివాస భారత్ గ్యాస్ ఏజెన్సీస్ నందు మంగళవారం తహసిల్దార్ నాగరాజు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్యాస్ గోడౌన్లో పరిశీలించి స్టాక్ వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులకు రీఫిల్ సిలిండర్లు సీనియారిటీ క్రమంలోనే మాత్రమే అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలను విరుద్ధంగా పంపిణీ చేయరాదని ఆదేశించారు. నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. తనిఖీలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




## పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ

కారంచేడు, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని స్వర్ణ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు సభలో ప్రజలకు వివరించారు. గ్రామంలోని ప్రజలందరూ ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఇంటి పన్ను బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ పంచాయతీ కార్యదర్శి గోపి రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్ మాలంపాటి చిన్న నారాయణ రాష్ట్ర ఎడ్యుకేషన్ బోర్డు డైరెక్టర్ శ్రీహరి పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## ప్రమాద భీమా చెక్కు అందజేత

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పెదపులుగువారిపాలెం గ్రామానికి చెందిన అక్కల కృష్ణారెడ్డి గతంలో రూ.100లతో పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ఇటీవల ఆయన ప్రమాదవశాత్తు మరణించడంతో ఆయన కుటుంబానికి టీడీపీ పార్టీ తరపున రూ. 5 లక్షల ప్రమాద బీమా మంజూరైంది. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశానుసారం కర్లపాలెం మండల పార్టీ జనరల్ సెక్రటరీ బాజీ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ నక్కల వెంకటస్వామిలు కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు రూ. 5 లక్షల బీమా పత్రాన్ని అందజేశారు. కష్టకాలంలో పార్టీ అండగా నిలవడంపై కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



## రూ. 1.10 కోట్లతో అభివృద్ధి పనులు

కారంచేడు, మేజర్‌న్యూస్: పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహకారంతో మండల కేంద్రమైన కారంచేడు గ్రామం లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. గ్రామంలో అన్ని కాలనీలు లో మౌలిక వస్తువుల కల్పనే లక్ష్యంగా సిసి రోడ్లు డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మంగళవారం ఎమ్మార్ కార్యాలయం వద్ద డ్రైనేజీ కాలువ పనులను ప్రారంభించారు. గ్రామంలో 1.10 కోట్ల నిధులతో డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్ల పనులు వేగంగా జరుగుతుండటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్ల నిర్మాణం వల్ల గ్రామంలో మౌలిక వసతులు తోపాటు రవాణా వ్యవస్థ మెరుగుపడి గ్రామ అభివృద్ధి జరుగుతుందని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

## విజ్ఞాన వారోత్సవాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: జిల్లా స్థాయి విజ్ఞాన వారోత్సవాల్లో భాగంగా కలెక్టర్ కార్యాలయంలోని విస్తీర్ణ కేంద్రంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో "స్పేస్ అండ్ టెక్నాలజీ" అంశంపై నక్షత్రనగర్ ఎంజేపీఏపీబీసీ డబ్ల్యుఆర్ స్కూల్ విద్యార్థులు సిహెచ్.వైష్ణవి, పి.ఉమా వెంకటలక్ష్మి ప్రథమ బహుమతి సాధించారు. ఫ్యాన్సీ డ్రెస్ (సైంటిస్ట్) విభాగంలో కే.అక్షయ, కే.ఈశ్వరమ్మలు ప్రతిభ చాటుకొని స్థానాలు దక్కించుకున్నారు.వీరికి గైడ్ టీచర్‌గా సుద్ధపల్లి సిరివెన్నెల వ్యవహరించారు.క్విజ్ విభాగంలో అడవులదీవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంవిఎన్ఎల్ జీనిషా, వై.బిందు శ్రీ, కె.శృతి ద్వితీయ బహుమతి అందుకున్నారు. వీరికి గైడ్ టీచర్‌గా పి.వి.శ్రీనివాసరావు సహకరించారు. విజేతలకు జిల్లా సైన్స్ అధికారి సాధిక్, ఏ.ఎం.డి ఖాసిం, నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారి జి. శేషు గోపాలం మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.

# రికవరీ మొబైల్ ఫోన్లు అందజేత

**సూర్యప్రతినిధి, బాపట్ల**




100 శాతం మొబైల్ ఫోన్ లను రికవరీ చెయ్యడమే లక్ష్యంగా, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించేందుకు జిల్లాలో ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. జిల్లా ఐటి కోర్ బృందం స్థానిక పోలీసులు సమన్వయంతో పనిచేసి, 2026 ఫిబ్రవరి నెలలో రికవరీ చేయబడిన సుమారు 40 లక్షల 20 వేల రూపాయల విలువైన 201 మొబైల్ ఫోన్లను మంగళవారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మొబైల్ ఫోన్ రికవరీ పంపిణీ కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా బాధితులకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుత జీవన విధానంలో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ అత్యంత అవస రమైన విలువైన వస్తువుగా మారిపోయిందన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి సత్తాచాటాలి: అశోక్‌కుమార్



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల పదవీకాలం ముగిసిన సందర్భంగా సింగరకొండ వద్ద వీడ్కోలు సభ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐదేళ్ల పాటు ప్రజలకు సేవ చేసిన చైర్మన్‌ను, కౌన్సిలర్లను ఆయన దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది కేవలం వీడ్కోలు సభ మాత్రమే కాదని, రాబోయే మున్సిపల్ ఎన్నికలకు శ్రేణులను సిద్ధం చేసే సభ అని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో కౌన్సిలర్లు చేసిన అభివృద్ధి పనులే వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పరిస్థితులు ఎలా ఉన్నా, అభ్యర్థుల నామినేషన్లు వేయించే బాధ్యతను తాను స్వయంగా తీసుకుంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. 2029 ఎన్నికల కంటే ముందే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీని ఓడించి, అద్దంకి మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్నికల విజయం అనంతరం అద్దంకి లో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తానని కీలక ప్రకటన చేశారు. ప్రభుత్వం సహకరించకపోయినా, తన సొంత నిధులతోనైనా ఆసుపత్రి నిర్మించి పేదలకు వైద్యం అందిస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి తో పాటు పలు విభాగాలలోని నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కోలలపూడిలో నేత్రదానం



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కోలలపూడిలో నేత్రదానం జరిగింది. కోలలపూడి గ్రామానికి చెందిన ఎడవల్లి సుధాకర్ (47) మృతి చెందగా కుటుంబ సభ్యులు నేత్రదానం చేసేందుకు ముందుకువచ్చారు. ఇంకొల్లు రోటరీ అవయవదాన కమిటికి సమాచారం అందించారు. కమిటి ప్రతినిధులు సోమేపల్లి రామ్మోహన్‌రావు, జెట్టి వెంకటేశ్వర్లు గుంటూరు శంకర కంటి వైద్యశాల వైద్యులకు సమా చారం ఇచ్చారు. దీంతో వైద్యులు కోలలపూడి వచ్చి సుధాకర్ కార్నియాలను సేకరించారు. నేత్ర దానం చేసినందులకు దాత భార్య కళ్యాణి, కుమారులు వెంకట మహేష్, చరణ్ తేజ , గంగారావు లకు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి బలగం కోటేశ్వరరావు, అలవల రాఘవరెడ్డి, గోరంట్ల నాగేశ్వరరావులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఎన్ఆర్‌పిఎం బాయ్స్ హైస్కూల్‌లో ఎమ్మెల్యే మాలకొండయ్య తనిఖీ

చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎన్.ఆర్.పి.ఎం బాయ్స్ హై స్కూల్లో స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, ఆహార పదార్థాల నాణ్యతను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. భోజనం మెనూ రుచికరంగా ఉందని ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ సాల్మన్ రాజు, ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించారు.



## నూతన సీసీ రోడ్డుకు శంకుస్థాపన

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: తీర ప్రాంత గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వముతోనే సాధ్యపడుతుందని ఎంపీపీ మోపిదేవి విజయలక్ష్మి హరినాథ్ బాబు అన్నారు. మంగళవారం మండలములోని అముదాలపల్లి పంచాయితీ బాపయ్య నగర్ గ్రామంలో రూ 10 లక్షల వ్యయంతో నూతన సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి ప్రధాన రహదారులు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఈ నిర్మాణ పనులు వేగవంతంతో నిర్మించి పూర్తి చేసే విధంగా అధికారులు చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ప్రసాదం వాసుదేవ, మాజీ సొసైటీ అధ్యక్షులు మరకా శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు నాజర్ ఖాన్, మాజీ సర్పంచ్ నర్రా నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## బొచ్చు వెంకటరమణ పార్థివదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 31 వ వార్డు బీసీ నాయకులు బచ్చు వెంకటరమణ భారతివదేహాన్ని చీరాల ఏరియా హాస్పిటల్ లో మంగళవారం ఎమ్మెల్యే మాలకొండయ్య సందర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కష్టకాలంలో ఉన్న కుటుంబ సభ్యులకు తమ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



## ముప్పవరం పంచాయతీకి ట్రక్కు మంజూరు చేసిన మంత్రి గొట్టిపాటి

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముప్ప వరం పంచాయతీకి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా ట్రక్కు మంజూరైనట్లు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి కుక్కపల్లి ఏడుకొండలు తెలిపారు. మంగళవారం నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు మాట్లాడుతూ ఆరు నెలల క్రితం పంచాయతీకి 9లక్షలు నిధులతో ట్రాక్టర్ అందజేశారని తెలిపారు. పంచాయతీలో రోజువారి ఇంటింటి నుండి సేకరించే చెత్తను ట్రాక్టర్ ట్రైలర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలిస్తామన్నారు. అడిగిన వెంటనే ట్రక్కును త్వరితంగా అందజేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, ముప్పవరం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## రెడ్డిపాలెంలో 'రైతన్న మీకోసం'

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొత్తపట్నం రెడ్డిపాలెం నందు రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రమేష్ బాబు పాల్గొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల వ్యవసాయ అధికారి జి.కిశోర్ బాబు మాట్లాడుతూ రైతులకు రైతన్న మీకోసం కార్యక్రమం ఆవశ్యకత గురించి వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన పంచ సూత్రాలను గూర్చి చెప్పారు. ముఖ్యంగా నీటి భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులు పాటించాలని అలాగే ఒక ఎకరాకు సరిపడా నీటిని మాత్రమే వినియోగం చేయాలని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రమేష్ బాబు మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటలు వారే స్వయంగా ఫుడ్ ప్రాసెస్ చేయాలని తద్వారా అధిక ధరలు వస్తాయని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అజయ్, శ్రావణ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆలయ అర్చకులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కారాలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు శ్రీ అభయ సేవా ఫౌండేషన్ సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో మద్దాలి వెంకటేశ్వర్లు ధ. రాజమ్మ గార్ల జ్ఞాపకార్థం గ్రామంలో గల అర్చకులకు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా అర్చకులకు పంచాంగాలను ఉగాది పురస్కారాలను అందజేశారు. వాసులకు అందరూ చల్లగా ఉండాలని సుఖశాంతులతో ఉండాలని డాక్టర్ మద్దాళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 7000 సేవా కార్యక్రమాలు, 900 అవార్డులు అందుకున్న సందర్భంగా డా.మద్దాళిని బ్రాహ్మణసంఘ సభ్యులు అందరూ ఆశీర్వచనం చేసి గౌరవంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. సోమరాజు పల్లి రాఘవేంద్ర శర్మ, దేవి హేమంతాచార్యులు, ఈహరి కుమారాచార్యులు, శ్రీధర శర్మ శ్రీనివాసచార్యులు సతీష్, అల్లూరి రామకృష్ణ శర్మ మనోజ్‌శర్మ, రవితేజశర్మ శ్రీమన్నారాయణ మొదలైన వారందరూ కూడా వచ్చి డాక్టర్ మద్దాలిని ఘనంగా ఆశీర్వచనం చేసి సత్కరించారు.



# రోడ్డుపై హాస్పిటల్ వేస్ట్ మెటీరియల్



### పంచాయతీ అభివృద్ధి అధికారి విజయ ఆగ్రహం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు గ్రామం ఎస్ డబ్ల్యూ పిసి రోడ్డుకు సమీపంలో హాస్పిటల్స్ నుండి వచ్చే వేస్ట్ మెటీరియల్‌ను నడిరోడ్డుపై పడేయటం తీవ్ర చర్చనీయాంసంగా మారింది. వివరాల్లోకి వెళితే అల్లూరు సమీపంలో ఎస్‌డబ్ల్యూ పిసి రోడ్డు వద్ద హాస్పిటల్ నుండి వచ్చే వేస్ట్ మెటీరియల్ రోడ్డు పైన పడ వేశారు. కాలం చెల్లిన చిరంజీలు వివిధ రకాల మందు సీసాలు ఆపరేషన్ చేసిన తర్వాత వచ్చే వేస్ట్, ఇంజక్షన్ సీసాలు సీజర్స్ ఆపరేషన్ చేసే బ్లేడ్లు ఇతర మెటీరియల్ రోడ్డుపై దుర్గంధాన్నిస్తుంది. అసలు ప్రభుత్వ వైద్యశాలకు చెందినవా లేక ప్రైవేట్ హాస్పిటల్ నుండి ఎవరైనా తెచ్చి పడవేశారా అని తేలాల్సి ఉంది అసలే ఒకవైపు పారిశుధ్యమంటూ పంచాయతీరాజ్ సెక్రెటరీ రోడ్డుపైన రోడ్డుకి ఇరుప్రక్కుల ఉన్న చెత్తచెదారాలను ఎత్తివేసి ఎస్ డబ్ల్యూ పిసికి తరలిస్తుంటే ఈ శిరంజులు సీసాలు పడవేయటం పట్ల పంచాయతీ అధికారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అభివృద్ధి అధికారి కే విజయ మాట్లాడుతూ ఇప్పటికీ ప్రభుత్వ వైద్యశాలకు సంబంధించిన వాన్ని అడిగితే తమవి కాదని సమాధానం చెప్పారని అసలు ఆ మెటీరియల్ ఎవరు సప్లై చేస్తారు తెలుసుకొని వారిపై చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడమని ఆమె హెచ్చరించారు.

# ఫోక్సో కేసులో నిందితుడికి కఠిన కారాగార శిక్ష

సూర్యప్రతినిధి, బాపట్ల

పోక్సో చట్టం అత్యాచార కేసులో నిందితుడికి 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష రూ 5 వేలు జరిమానా విధించడం జరిగిందని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వేటపాలెం మండలం జంగిలి కోటేశ్వరరావు కాలనీలో జరిగిన ఘటనపై మంగళవారం న్యాయమూర్తి కె శైలజ తీర్పు విలువరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు చిన్నారులపై అగత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. బాపట్ల జిల్లా చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2025 సంవత్సరంలో ఏడు సంవత్సరాల వయసు గల మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన పిట్ల సూరిబాబు కు ఒంగోలు ఫోక్సో కోర్టు శిక్ష ఖరారు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత మైనర్ బాలికకు 75 వేల నగదును పరిహారం కింద చెల్లింపు చేయాలని తీర్పులో విలువరించారు. సదర కేసు ఒంగోలు స్పెషల్ కోర్టు ఫోక్స కోర్టులో విచారణకు రాగా బాపట్ల జిల్లా ఎస్పీబీ ఉమామహేశ్వర్ స్వీయ పర్యవేక్షణలో చీరాల డి.ఎస్.పి మొయిన్, చీరాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శేషగిరిరావు, సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, కోర్టు కానిస్టేబుల్ షేక్ కరిముల్లా సాక్షులను నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి సమయానికి కోర్టులు హాజరు పరచడం జరిగిందన్నారు. కేసు దర్యాప్తును వేగవంతంగా నిర్వహించి ముద్దాయిను అరెస్టు చేసి భౌతిక సాక్ష్యాలను కోర్టుకు సమర్పించి సమర్థవంతంగా ట్రైల్ మానిటరింగ్ నిర్వహించి నిందితుడికి జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకున్న పోలీసు అధికారులు, కోర్టు మానిటరింగ్ సిబ్బంది, పీపీ గొట్టిపాటి శ్రీనివాసరావులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# సత్వరమే దరఖాస్తు చేసుకోండి

### కేజీబీవీల్లో ప్రవేశానికి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం
### పొదిలి కేజీబీవీలో ఎంఈసి రద్దు, బైపిసి కోర్సు అమలు
### సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్ దాసరి అనీల్ కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్ దాసరి అనీల్ కుమార్ తెలియజేశారు. జిల్లాలో 28 కేజీబీవీలు ఉన్నాయని ఆరవ తరగతికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి 40 సీట్లకు దరఖాస్తు చేసుకోవాలి అన్నారు మిగిలిన 6,7,8, 9,10 తరగతిలకు ఖాళీలు ఉంటే వాటికి కూడా దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. పొదిలి కేజీబీవీ నందు ఎంఈసి గ్రూపు రద్దు చేస్తున్నామని దాన్ని బదులు బైపిసి మొదటి సంవత్సరానికి అభ్యర్థులు దర్ఖా చేసుకోవాలన్నారు. జిల్లాలో 16 కేజీబీవీలలో ఎంపీసీ గ్రూపులు, 9కేజీబీవీలలో బైపీసీ గ్రూపులు ఉన్నాయన్నారు. మార్కాపురం కేజీబీవీ నందు ఒకేషనల్ కోర్సు కు సంబంధించి అకౌంటెంట్ అండ్ టాక్సేషన్ హెచ్ఎం కార్డు నందు కంప్యూటర్ సైన్స్ కురిచేడు కేజీబీవీ నందు మెడికల్ ల్యాబ్ కోర్సుకు సంబంధించి 40 సీట్లు ఉన్నాయన్నారు. అభ్యర్థులు ఏప్రిల్ 1వ తేదీ వరకు వారికి ఇష్టం వచ్చిన కోర్స్ నందు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. బాలికల్లో డ్రాప్ అవుట్ తగ్గించడం కోసం కేజీబీవీలు స్థాపించారని గుర్తుంచుకోవాలన్నారు. మొదట ప్రయారిటీ అవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్, 2వ ప్రయారిటీ అనాథ పిల్లలకు, 3వ ప్రయారిటీ సెమీ అనాథలకు( సింగిల్ పేరెంట్ )నాలుగో ప్రయారిటీ వికలాంగులకు 40 శాతం ఐదవ ప్రయారిటీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ విధంగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. నూటికి 50శాతం రిజర్వేషన్ ప్రకారం ఎస్సీలకు 15 శాతం, ఎస్టిలకు 6 శాతం బీసీఏ 7, బిసిబి 10, బిసిసి ఒకటి, బిసి-డి 7 బిసిఇ నాలుగు ప్రకారం ఎంపిక చేస్తామన్నారు. అర్హత ఉన్న అభ్యర్థులందరూ సత్వరమే దరఖాస్తు చేసుకోవాలని సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్ దాసరి అనీల్ కుమార్ సూచించారు.

## చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం: 16 అంశాలకు కౌన్సిల్ ఆమోదం



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మున్సిపాలిటీ అత్యవసర కౌన్సిల్ సమావేశం చైర్పర్సన్ జి. రాజ్యలక్ష్మీ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో 16అంశాలకు కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. చీమకుర్తి మున్సిపాలిటీకి 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ క్రింద 2024-2025 2వ విడతగా విడుదల చేయబడిన రూ.51,24,180 లకు సంబంధించి వివిధ ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు వేయుటకు గాను కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలిపారు. మున్సిపాలిటీలో పనిచేయుచు మరణించిన కార్మికులకు ప్రభుత్వం తరఫున రావలసిన ఆర్థిక సహాయంలు చెల్లించుటకు కౌన్సిల్ ఆమోదం. 2026-2027 సంవత్సరంనకు సంబంధించి ఆమోదం తెలిపిన బడ్జెట్ నందలి వివిధ ఖర్చులకు సంబంధించిన పరిపాలనాపరమైన ఆమోదం కొరకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు...

**మున్సిపల్ పాలకవర్గానికి ఘన వీడ్కోలు..**

చీమకుర్తి మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం పూర్తి కావడంతో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.



## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా కంబం పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో నివసిస్తున్న సయ్యద్ రఫీ ఆహ్వానం మేరకు నిర్వహించిన 'ఇఫ్తార్ విందు'లో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే స్వయంగా వడ్డించి వారితో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం రంజన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం మహిళలకు, కుటుంబ సభ్యులకు 'రంజన్ తోఫా' ఎమ్మెల్యే పంపిణీ చేయడం జరిగింది. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులకు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంబం మండల పార్టీ అధ్యక్షులు, యంపిటిసిలు, సర్పంచ్‌లు, ముస్లిం మత పెద్దలు, సోదరులు, స్థానిక నాయకులు, తదితరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన సిఐ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్‌ను మంగళవారం సందర్శించి కనిగిరి సీఐ ఉప్పు శ్రీనివాసులు స్టేషన్ రికార్డులతో పాటు యుఐసిడి ఫైలను తనిఖీ చేశారు. యుఐ కేసులను త్వరగా పరిష్కరించేందుకు అవసరమైన సూచనలను జారీ చేశారు. అనంతరం హనుమంతునిపాడులో జరుగుతున్న సైబర్ క్రైమ్ గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హనుమంతునిపాడు ఎస్ఐకే మాధవరావు సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డిగారికొత్తపల్లిలో 'రైతన్నా మీకోసం'



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఇటీవల అన్నదాత సుఖీభవ పియం కిసాన్ పథకం కింద రైతుల ఖాతాల్లో జమచేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిరైతుకు తెలియజేసి రైతుసంక్షేమానికి చేస్తున్న కృషిని వివరించడానికి మంగళవారం మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓ పి.మధుబాబు, ఎంపీఇఓ పి.శ్రీనివాసులు, టిడిపి నేత చంద్రశేఖర్, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

**ఒరిజినల్ దస్తావేజు పోయినది**

ప్రకాశం జిల్లా, కందుకూరు పట్టణానికి చెందిన **డి.శైలజ కుమారి,** భర్త దివి **మోహన్ దాస్‌కి** హైదరాబాద్‌కు సంబంధించిన **సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4379/2024** నెంబరు గల ఒరిజినల్ దస్తావేజు పోయినది. కందుకూరులోని మా ఇంటి వద్ద నుండి జెరాక్స్ తీసుకురావడానికి పోస్టాఫీసు సెంటర్‌కు వెళుతుండగా పోయినది. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
**డి.శైలజ కుమారి,** భర్త దివి **మోహన్ దాస్,**
కందుకూరు, ప్రకాశం జిల్లా.
సెల్: **77027 95353**

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని, బడ్జెట్లో ప్రజా ఆరోగ్యానికి అధిక నిధులను కూటమి ప్రభుత్వం కేటాయించడం జరిగిందని టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శిలోని టిడిపి కార్యాలయం నందు నియోజకవర్గంలోని అర్హులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 109 మందికి ఎల్.ఓ.సిలతో కలిపి మొత్తంగా రూ. 53,72,930ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని దర్శి, దొనకొండ, కురిచేడు, ముండ్లమూరు, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, పిడతల నెమిలయ్య, కూరపాటి శ్రీను, మేడం వెంకటేశ్వర్ల రెడ్డి, జనసేన నాయకులు పసుపులేటి చిరంజీవి, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# లక్ష్యం నిర్దేశించుకుని చదివితేనే మంచి భవిష్యత్తు: ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని కృషి చేస్తే మంచి భవిష్యత్ సాధ్యమవుతుందని ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కనిగిరి మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో శుభ్రత లోపించడం, తరగతి గదుల్లో చెత్త నిల్వ ఉండడం పట్ల శానిటేషన్ సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు హాజరు విషయంలో నిర్లక్ష్యం, ఒకరి స్థానంలో మరొకరు పనిచేయడంపై తీవ్రంగా మందలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఎమ్మెల్యే, వారి సమస్యలను తెలుసుకున్నారు. స్కూల్ ముగిసిన తర్వాత కొత్తపాలెం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు వినతి చేశారు. టాయిలెట్స్‌లో





నాప్‌కిన్ బర్న్ మెషిన్ పనిచేయక ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థినులు తెలిపారు. అలాగే ఆర్వో ప్లాంట్ లేక త్రాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయని వెల్లడించారు. త్వరలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదనపు తరగతి గదులు అవసరమని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఆయన, విద్యార్థుల భోజన విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, మండల పార్టీ అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి, సైకం మాలకొండారెడ్డి, ప్రిన్సిపల్ పద్మావతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కూటమి అధిక ప్రాధాన్యత: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దివ్యాంగుల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావడానికి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఈ పథకాన్ని ఈ నెల 18న



ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఇచ్చిన హామీని కేవలం రెండు నెలల్లోనే అమలు చేయడం ముఖ్యమంత్రి కట్టుబాటుకు నిదర్శనమన్నారు. ప్రస్తుతం కొన్ని బస్సుల్లో 50 శాతం రాయితీ మాత్రమే ఉన్నప్పటికీ, ఇప్పుడు చాలా సేవల్లో పూర్తిస్థాయి ఉచిత ప్రయాణం అందించడం ద్వారా దివ్యాంగులకు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, గతంలో ప్రత్యేక రుణాలు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు కల్పించిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వం దివ్యాంగుల సమస్యలను పట్టించుకోలేదని, కానీ ప్రస్తుత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, వారికి సమాన అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి: ఎమ్మెల్యే

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అందరూ సమిష్టిగా సన్నద్ధం కావాలని తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గ నాయకులకు పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.అలాగే ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి వివరించి, అమలు చేస్తున్న విధానాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని నాయకులకు సూచించారు. ప్రస్తుతం రైతన్న – మీకోసం అనే కార్యక్రమంలో భాగంగా ప్రతీ రైతు సంక్షేమం, పియం కిసాన్ నిధులు మంజూరు అయినది, లేనిది తెలుసుకొని ఏదైనా సాంకేతిక సమస్య ఉంటే వారికి తగిన సూచన చేసి అధికారుల దృష్టికి తీసుకోని వెళ్లాలి, త్వరితగతిన పూర్తి జరిగేలా చూడాలి అని



నాయకులకు తెలిపారు తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ లు వైస్ చైర్మన్ లు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ , వైస్ చైర్మన్ లు , మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ లు, పట్టణ అధ్యక్షుడు , కౌన్సిలర్ లు, వార్డు ఇంచార్జ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతన్నా మీకోసం వారోత్సవాల్లో ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసం వారోత్సవాలు' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలం పరిధిలోని జమ్ములపాలెం గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఇంటింటికీ వెళ్ళి రైతులతో ముఖాముఖి చర్చించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాల ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి రూ. 20,000 ఆర్థిక సాయం అందజేస్తోంది. గత ప్రభుత్వం కేవలం రూ. 7,500 ఇస్తే, మన ప్రభుత్వం రాష్ట్ర వాటాగా రూ. 14,000 ఇస్తూ రైతులకు అండగా నిలుస్తోంది.

**పంచసూత్రాల అమలు:** సాగును లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం నీటి భద్రత, డిమాండ్ ఆధారిత సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, నేరుగా ఆర్థిక సాయం అనే ఐదు ప్రధాన సూత్రాలతో ముందుకు సాగుతోంది.

**సాంకేతిక విప్లవం:** రైతు చేతికి సాంకేతికతను అందించడమే లక్ష్యంగా డ్రోన్లు, ఏఐ (AI), మరియు రోబోటిక్స్ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వ్యవసాయంలో ప్రవేశపెడుతున్నాము. రైతులు తమ పంటలను APAIMS




2.0 యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకోవచ్చని ఎమ్మెల్యే వివరించారు.

**రైతు భరోసా:** 2026–27 వ్యవసాయ సంవత్సరానికి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయి. రైతుల నుంచి వచ్చే సూచనలు, ఫిర్యాదులను విశ్లేషించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తాము. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంత శివసాంబిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, సొసైటీ చైర్మన్ చెన్నుపాటి కిషోర్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు బలరామమూర్తి, స్థానిక నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కూచిపూడి నృత్యంలో రాణిస్తున్న చిన్నారి

**సూర్యప్రతినిధి, భట్టిప్రోలు**

ఆదరణ కరువవుచున్న కూచిపూడి నృత్యంలో చిన్న వయసులోనే పలు ప్రదర్శనలు ఇస్తూ సమాజంలోని అందరి మన్ననలను పొందుచున్న, మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన బెల్లంకొండ సాయి మోక్షిత.స్థానిక విశ్వ శాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు 7వ తరగతి చదువుచున్న బెల్లంకొండ "సాయి మోక్షిత"కూచిపూడి నృత్యంలో గోలి శ్రావణి వద్ద శిక్షణ పొందుచూ చిన్న వయసులోనే పలు ప్రదర్శనలలో పాల్గొని అందరి మన్ననలు పొందుచున్నది. చెరుకుపల్లిలో భారత్ రక్ష మాన్చ్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో కూచిపూడి నృత్యంలో ప్రథమ స్థానంలో మోక్షిత నిలిచింది. గుంటూరులో భారత్ రక్ష మంచ్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో అండర్14 విభాగంలో ప్రథమ స్థానం సాధించింది.స్పార్క్ ఆఫ్ ట్రెడిషన్ సంస్థ వారు గుంటూరులో నిర్వహించిన ప్రదర్శనలో 600 6 వందల 66 మంది పాల్గొనగా ఇన్స్పైరింగ్ ట్రెడిషనల్ డాన్స్ నందు మోక్షిత బహుమతి,మెరిట్ సర్టిఫికెట్ సాధించింది. సంక్రాంతి సంబరాలలో భాగంగా గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన పోటీలలో పాల్గొని బహుమతి మరియు సర్టిఫికెట్ సాధించింది.ప్రముఖ దేవాలయమైన శ్రీఅరుణచలేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ లంబోదర కల్చర్ వారు నిర్వహించిన జాతీయస్థాయి పోటీలలో పాల్గొని సాయి మోక్షితఅవార్డు సాధించింది.2025 మార్చి15వ తేదీ ఒంగోలులో ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నిర్వ





హించిన ఉగాది స్వర్ణ నంది మహోత్సవాలలో పాల్గొని, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, ఒంగోలు మేయర్ సుజాత ల చేతులు మీదగా స్వర్ణ నంది అవార్డును అందుకున్నది.అదేవిధంగా బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ జి వినోద్ కుమార్ చేతుల మీదుగా మరియు మున్సిపల్ చైర్మన్ చేతుల మీదగా అవార్డు మరియు సర్టిఫికెట్ ను సాధించింది అంతేకాకుండా మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు,చందోలు గ్రామం నందలి శ్రీ బొగలాముఖి అమ్మవారి దేవస్థానము మరియు చెన్నకేశ్వర స్వామి దేవస్థానము నందు గుల్లపల్లి గ్రామదేవతాలయము నందు పలు ప్రదర్శనలు ఇచ్చి స్థానికుల మన్ననలు పొందినది.ఈ మేరకు "సాయి మోక్షిత",శిక్షణ ఇచ్చుచున్న గోలి శ్రావణి ని,విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ ఎంపీ వెంకట్రావు మరియు పాఠశాల ఉపాధ్యాయులు సాయి మోక్షిత ని అభినందించారు.అదే విధంగా టి ఎమ్ రావు ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జున రావు ప్రధాన ఉపాధ్యాయురాలు విష్ణుమొలకల కోటేశ్వరమ్మ మరియు ఉపాధ్యాయులు సాయి మోక్షితని అభినందించారు.

# రైతు సంక్షేమానికి కూటమి ప్రథమ ప్రాధాన్యత: గొటిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ప్రాధాన్య తనిస్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని శామంతపూడి గ్రామంలో నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమానికి మంగళవారం సాయంత్రం దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారి సమస్యలను, అభిప్రాయాలను తెలుసుకు న్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ఈ సందర్భంగా వైసీపీ పాలనలో పశుసంవర్ధక రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, రోగనిర్ధారణ, రోగ నివారణ లేకపోవడం వల్ల పశుసంపద దెబ్బతిన్నదని ఆరోపించారు.ఏదో ఒక అంశాన్ని ఎత్తిచూపి విమర్శలు చేస్తూ రాజకీయ లాభం పొందాలని ప్రయత్ని స్తున్నారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పంట కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు. శామంతపూడి గ్రామంలో పర్యటన నిమిత్తం గ్రామంలో సొసైటీ ద్వారా కందులు అమ్ముతున్న తీరును రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు వ్యవసాయ శాఖ అధికారులు ఏడి బాలాజీ నాయక్, దర్శి మండల ఏఓ అనురాధ, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, డీసీ నీటి సంఘం అధ్యక్షులు ఎలిగొండ రెడ్డి, శామంతపూడి గ్రామ టిడిపి నాయకులు పోకూరు నారాయణ స్వామి, జంపాల నాగేశ్వరావు, పోకూరి కిష్టయ్య, నీటి సంఘం అధ్యక్షులు మద్దినేని రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు మాగం స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలి

**జిల్లాలో ఎక్కడా తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకూడదు**
**జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా అన్నీ చర్యలు తీసుకోవడంతో పాటు రానున్న వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య ఏర్పడకుండా చేపడుతున్న చర్యలపై హబిటేషన్ వారీగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, డ్వామా తదితర శాఖల అధికారులతో సమావేశమై, రానున్న వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య ఏర్పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై, జల సురక్షా కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా చేపడుతున్న చర్యల పురోగతిపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా గత డిసెంబర్ మాసంలో జిల్లా వ్యాప్తంగా జల సురక్ష మాసం నిర్వహించి ట్యాంకుల క్లీనింగ్, ట్యాప్స్, బోర్ వెల్స్ మరమత్తులు, ఫిల్టర్ బెడ్స్ మార్చడం, వాటర్ టెస్టింగ్ వంటి కార్యక్రమాలు మిషన్ మోడ్‌లో చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ, ప్రవేటు ఆర్ ఓ ప్లాంట్స్ ఎన్ని ఉన్నాయి, ప్రజలు ఎంత మోతాదులో బబుల్ వాటర్ ను వినియోగిస్తున్నారు తదితర వివరాలతో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీమతి వరలక్ష్మి, డిపిఓ వెంకటేశ్వర రావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వరరావు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ నేషనల్ టాలెంట్ చర్చ్ ఒలింపియాడ్ లెవెల్-2 పరీక్షలో ప్రతిభ

**విద్యార్థులకు బహుమతులు అందించిన మంత్రి స్వామి**



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఇండియన్ నేషనల్ టాలెంట్ చర్చ్ ఒలింపియాడ్ లెవెల్ -2 ఎగ్జామ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి బహుమతులు అందజేశారు. ఇటీవల ఒంగోలులో నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్షలో సింగరాయకొండ శ్రీచైతన్య టెక్నో స్కూల్ బ్రాంచ్‌కి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. మునగపాటి రుత్విక్ (6వ )గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్ సాధించాడు. తోట నిఖిలేష్ యాదవ్ (3వ) తరగతి మొదటి బహుమతి టాబ్ సాధించాడు. ఈ సందర్భంగా మంగళవారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు మంత్రి తన చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మణ్, డీన్ శ్రీనివాసరావు, ప్రైమరీ ఇంచార్జి అమరవేణి, ఏవో మధుబాబు పాల్గొన్నారు.

## 19న ఎంపి మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 19వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పర్యటన వివరాలను కార్యాలయ ప్రతినిది భనవం సుబ్బారెడ్డి ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8.30 గంటలకు నగరంలోని రామ్ నగర్ 2వ లైన్‌లో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10 గంటలకు రామనగర్ 2 లైనులో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా నిర్వహించు పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొంటారు. 10.30 గంటలకు మద్దిపాడు మండలంలో ఏడుగుండ్లపాడు గ్రామం దగ్గలోని శ్రీ హర్షిణి ఉమెన్స్ ఇంజనీరింగ్ కాంపస్‌లో జరుగు శ్రీ హర్షిణి డిగ్రీ మరియు పి.జి. కాలేజీ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొంటారు. 11.00 కొండపి మండలం, జాళ్ళపాలెం గ్రామంలో శ్రీకొత్తపల్లి వీరబ్రహ్మేంద్రస్వామి అన్న సంతర్పణ సత్రంలో నిర్వహించు శ్రీ పరాభవ నామ సంవత్సర ఆరాధనా మహోత్సవాలలో పాల్గొంటారు.





## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని జామియా మసీదులో మంగళవారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. పేష్ మామ్ బ్రదర్స్ మరియు జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో విందు ఏర్పాటు చేయగా ముస్లిం సోదరులతోపాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా మసీదుకు విచ్చేసిన ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు కమిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ప్రత్యేక ప్రార్థన (దువా) అనంతరం ముస్లిం కుటుంబాలకు ఎమ్మెల్యే ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపవాసాన్ని విరమింపచేస్తూ ఖర్జూరాలు తినిపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, 6వ వార్డు టిడిపి అధ్యక్షుడు నాయబ్ రసూల్, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు అహ్మద్ బాషా, విందు నిర్వాహకులు పేష్ మామ్ బ్రదర్స్ సయ్యద్ ముస్తాక్, సయ్యద్ నసీర్, ఖాదర్‌వలీ, ఆరిఫ్, మొయిద్, జహీర్, అక్బర్, మసూద్, షేక్ మున్నా, రూబీ ఫిరోజ్, జియా, గౌస్ బాషా, ఖలీల్, కుద్దూస్, ఖాదర్‌వలీ, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, ఏపీఈడబ్ల్యూఐడి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లతో ఎమ్మెల్యే ఇంటూరి భేటీ



కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం కలెక్టర్ పి.రాజాబాబు , జాయింట్ కలెక్టర్ కల్పనకుమారితో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు భేటీ అయ్యారు. కందుకూరు నియోజకవర్గంలో రెవెన్యూ సిబ్బంది తగినంతమంది లేరని, వీఆర్వో సహా పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎమ్మెల్యే వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఆ కారణంగా రెవిన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని చెప్పారు. ముఖ్యంగా భూములకు సంబంధించి అనేక ఫైల్స్ పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. వీలైనంత త్వరగా రెవిన్యూ శాఖలో ఖాళీలు భర్తీచేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. ఇంకా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల గురించి వారితో చర్చించారు. కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ కూడా చర్చల్లో పాల్గొన్నారు.

# రైతన్న సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

**'రైతన్న మీకోసం'లో ఎమ్మెల్యే ముత్తుముల**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలం క్రిష్ణంశెట్టి పల్లె గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం వారోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమై వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ రంగం బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, రైతులకు అవసరమైన సాయం అందించేందుకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, పాలుగుళ్ల ప్రతాప్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, సర్పంచ్ దాసరి ఎలిజబెత్, పగడాల శ్రీను, దప్పిలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రంగారావు, మాజీ జడ్పీటీసీ మచ్చ వెంకటేశ్వర్లు, రవిప్రకాష్ రెడ్డి, ప్రసాద్, మాజీ ఎంపీటీసీ శ్రీను, కేశవులు, షేక్షావలి, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఉగాది పురస్కారం గ్రహీత జె.వి.మోహన్‌రావుకు ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీ పరాభవ నామ సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఉగాది పురస్కారాల్లో భాగంగా, సామాజిక సేవ మరియు స్థిర వ్యవసాయ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన EFFORT సంస్థ వ్యవస్థాపకుడు జె.వి. మోహన్ రావు ఉగాది పురస్కారానికి ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత 40 ఏళ్లుగా EFFORT సంస్థ ద్వారా మోహన్ రావు గారు గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ సుస్థిరత, సహజ వనరుల పరిరక్షణ, బాలల అభివృద్ధి, ఆరోగ్య రంగాల్లో అపారమైన సేవలు అందించారని కొనియాడారు. లక్షలాది రైతులకు శిక్షణ ఇచ్చి, ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచే విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా రైతు జీవనోపాధిని బలోపేతం చేశారని తెలిపారు. అలాగే, వేలాది ఎకరాల్లో పంటల వైవిధ్యీకరణ, నీటి సంరక్షణ చర్యలు, సహజ వనరుల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, గ్రామీణ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, మహిళా సంఘాల ప్రోత్సాహం వంటి అనేక సామాజిక కార్యక్రమాల్లో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు. EFFORT సంస్థ ఆధ్వర్యంలో వేలాది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేయడం, నీటి సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా జె.వి. మోహన్ రావు గారికి ఉగాది పురస్కారం లభించడం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.









# మార్పు కోసం అందరూ కలిసి పనిచేశారు

**మొదటి పేజీ తరువాయి** కార్పొరేటర్లను ఉద్దేశించి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఐదేళ్లలో నగర అభివృద్ధికి కార్పొరేటర్లు చేసిన కృషిని కొనియాడారు. ప్రత్యేకించి గడిచిన సుమారు 19 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒంగోలు నగర అభివృద్ధి కోసం చేసిన కార్యక్రమాల్లో కార్పొరేటర్లంతా కలిసి వచ్చారని తెలిపారు. కార్పొరేటర్లుగా పదవీ కాలం ముగిసినా నగర అభివృద్ధికి రాబోయే రోజుల్లోనూ అంతా వారి తోడ్పాటును అందించాలని కోరారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ 150 ఏళ్ల చరిత్ర కలిగిన ఒంగోలు మున్సిపాలిటీ,నగరపాలక సంస్థగా మారిన తరువాత తొలి పాలకవర్గ సభ్యులుగా పనిచేయడం కార్పొరేటర్లకు దక్కిన గొప్ప అదృష్టమని చెప్పారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావుతో కలిసి నగర అభివృద్ధికి కార్పొరేటర్లు చేసిన కృషి ముదావహం అని కొనియాడారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జరిగే కార్పొరేషన్ ఎన్నికల్లో ఎక్కువ మంది గెలిచి కార్పొరేటర్లుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

**చిట్టచివరి సమావేశం నిర్వహణ**

ఒంగోలు కార్పొరేషన్ పాలకవర్గ సభ్యుల చిట్టచివరి కౌన్సిల్ సమావేశం మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగింది. నగర అభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలకు సభ్యులు ఈసమావేశంలో ఆమోదం తెలిపారు. డిప్యూటి మేయర్ వేమూరి బుజ్జి, వెలనాటి మాధవరావు, కమిషనర్ కె వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## హాస్టల్‌ను తనిఖీ చేసిన జిల్లా అధికారులు



లింగసముద్రం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన లింగసముద్రంలోని బీసీ సంక్షేమ వసతి గృహాలను జిల్లా బిసి వెల్ఫేర్ అధికారిని ఎస్ నిర్మల జ్యోతి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె బలిజ పాలెంలో అద్దె భవనంలో కొనసాగుతున్న బిసి బాలుర వసతి గృహాన్ని మొదట తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని విద్యార్థిని తెలుసుకున్నారు. అద్దె భవనంలో వసతులు ఎలా ఉన్నాయి అని అడిగారు. వంటగదిని చూసి,రిజిస్టర్లను పరిశీలించారు. అద్దె భవనంలో విద్యార్థులు సంతృప్తికరంగానే ఉన్నారని ఆమె చెప్పారు. అదేవిధంగా శిథిలావస్థకు చేరిన బాలుర వస్తు గృహాన్ని పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి త్వరలోనే భవనానికి మరమ్మతులు చేపించడమా. లేక కొత్త భవనాన్ని నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకొని ఉంటా అధికారులకు తెలియజేయడం జరుగుతుందని చెప్పారు. అనంతరం బిసి బాలికల వసతి గృహాన్ని కూడా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి, పరీక్షలు రాసి మంచి మార్కులతో పాస్ అవ్వాలని చెప్పారు. వసతి గృహం లోని రూములను తనిఖీ చేసి వసతి గృహాధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏబిసి జబ్బార్, వసతి గృహ అధికారులు వి.మాల్యాద్రి,టి.హెచ్ కృసెన్, సిబ్బంది ఉన్నారు.

## అయ్యప్ప స్వామి బంగారు తొడుగుకు వడ్లమూడి రూ.1.51 లక్షల విరాళం

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో వెలసి ఉన్న హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానానికి వడ్లమూడి నాగేంద్రరావు బంగారు తొడుగుకు రూ. 1,51,116 విరాళాన్ని సమర్పించారు. ఈ విరాళం కనిగిరి మాజీ ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సౌజన్యంతో అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం గౌరవ అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి, ఛైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్యలు వడ్లమూడి నాగేంద్రరావును దుశ్శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గండిపాలెం ప్రాజెక్టు మాజీ ఛైర్మన్ సుంకర సత్యం, మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షుడు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, మోపాడు రిజర్వాయర్ ఫిషర్మెన్ కమిటీ మాజీ అధ్యక్షుడు కౌలూరి ఖాజా రహమతుల్లా, కాకర్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ఉగాది కానుక

**మొదటి పేజీ తరువాయి** చేయడం ప్రత్యేకతగా నిలవనుంది. ఈ పథకం అమలుకు ప్రతి ఏడాది రూ. 207 కోట్లను ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించనుంది. 4 నుంచి 21 వర్గాల దివ్యాంగులను ఈ పథకం పరిధిలోకి తీసుకురావడం ద్వారా మరింత విస్తృత ప్రయోజనం కల్పించనున్నారు.

ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తున్న 'స్త్రీశక్తి' పథకం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఈ పథకాన్ని తీసుకురావడం ప్రభుత్వం సంక్షేమానికి ఇచ్చిన ప్రాధాన్యతను సూచిస్తోంది. గత డిసెంబర్ 3న దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రకటించిన ఈ పథకాన్ని ఇప్పుడు అమల్లోకి తీసుకువస్తూ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది.

**దివ్యాంగుల కోసం ప్రత్యేక సదుపాయాలు**

'దివ్యాంగ శక్తి' పథకం కింద 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నారు. అలాగే వారితో పాటు వచ్చే సహాయకులకు 50 శాతం టిక్కెట్ రాయితీ ఇవ్వనున్నారు. 4 నుంచి 21 వర్గాల దివ్యాంగులను ఈపథకం పరిధిలోకి తీసుకురావడం విశేషం. రాష్ట్రంలో ప్రజా రవాణా సేవలను మరింత అందుబాటులోకి తీసుకురా వడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పథకం అమలుకు ప్రతి సంవత్సరం సుమారు రూ. 207 కోట్లను ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించనుంది.

**ప్రారంభ వేడుకలో ప్రత్యేక ఆకర్షణ**

మంగళగిరిలో జరిగే ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేష్, పీవీఎన్ మాధవ్‌లు దివ్యాంగులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించనున్నారు. అనంతరం దివ్యాంగులతో ఆత్మీయంగా భోజనం చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కూడా ఇదే రోజున ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. వారు కూడా దివ్యాంగులతో కలిసి బస్సు ప్రయాణం చేసి, వారితో భోజనం చేయనున్నారు.

**'స్త్రీ శక్తి' తర్వాత 'దివ్యాంగ శక్తి'**

ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తున్న 'స్త్రీశక్తి' పథకం రాష్ట్రంలో విజయవంతమైంది. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 52 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదు కాగా, ప్రభుత్వం రూ. 1826 కోట్లకు పైగా ఖర్చు భరించింది. అదే స్ఫూర్తితో ఇప్పుడు దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చింది ప్రభుత్వం.

**ప్రకటన నుంచి అమలు వరకు**

గత సంవత్సరం డిసెంబర్ 3న దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని ప్రకటించారు. ఇప్పుడు ఆ హామీని అమల్లోకి తీసుకురావడం ద్వారా ప్రభుత్వం దివ్యాంగుల పట్ల తన కట్టుబాటును మరోసారి చాటుకుంది.

దివ్యాంగుల స్వేచ్ఛాయుత ప్రయాణా నికి, సమాజంలో సమాన అవకాశాలకు 'దివ్యాంగ శక్తి' పథకం కీలక అడుగుగా మారనుంది. ఇది కేవలం ప్రయాణ సౌకర్యం మాత్రమే కాదుడ దివ్యాంగుల గౌరవం, స్వాభిమానాన్ని పెంచే సామాజిక సంక్షేమ కార్యక్రమంగా నిలుస్తోంది.

## లింగసముద్రంలో అధికారుల ఇఫ్తార్ విందు



లింగసముద్రం, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా లింగసముద్రం లోని కెనరా బ్యాంకు మేనేజరు శేషగిరి, ఎస్సై జి. రాంబాబు స్థానిక ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. లింగసముద్రంలోని మసీదులో ఏర్పాటు చేసిన ఈ విందుకు బ్యాంకు అధికారులు, పోలీస్ సిబ్బంది ముస్లిం పెద్దలు, యువకులు, చిన్నారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఒక్కరిపై అల్లా ప్రేమ, కరుణ ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారి మహేంద్ర, మరియు పోలీస్ సిబ్బంది ఆర్‌ఎంపీ వైద్యులు షేక్ షఫీ, రఫీ, జునేద్ పలువురు ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## ఇమామ్, మౌజన్ల వేతనం విడుదలపై హర్షం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముస్లిం మతపెద్దలు ఇమామ్,మౌజన్లకు పవిత్ర రంజాన్ కానుకగా వేతనాల కింద 45కోట్ల రూపాయలు విడుదల చేసినేందుకు హర్షం వ్యక్తంచేస్తూ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మండలం లోని కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు, మండల టిడిపి సీనియర్ నేత షేక్ బడేనాయబ్ రసూల్ (చంద్రపూర్, మహారాష్ట్ర) అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం విజయవాడలో జరిగిన ముస్లిం మైనారిటీల ఆత్మీయ ఇఫ్తార్ విందు సందర్భంగా హామీ ఇచ్చి కొన్ని గంటల్లోనే గౌరవ వేతనాలు విడుదల చేయ డంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుకు ముస్లిం మైనారిటీ సోదరులపై ఉన్న అభిమానం ఆప్యాయతకు నిదర్శనమని అదేవిధంగా రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తూ అందులో భాగంగా ముస్లిం మైనారిటీల సంక్షే మానికి ప్రాధాన్యత ఇచ్చి మైనారిటీల ఆర్థికాభి వృద్ధికి కృషిచేస్తు ముస్లిం మైనారిటీలకు సముచిత స్థానం గౌరవం గుర్తింపు ఇస్తున్న కూటమి ప్రభు త్వానికి ప్రత్యేక ధన్య వాదాలు తెలుపుతున్నట్లు షేక్ బడేనాయబ్ రసూల్ అన్నారు.

## శీలంవారిపల్లెలో 21 నుంచి ఆర్‌సిసి క్రికెట్ టోర్నమెంట్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలం వారిపల్లె గ్రామంలో శ్రీకోదండరామస్వామి అంకాలమ్మ పోలేరమ్మ గ్రామదేవతల ఉత్సవాల సందర్భంగా ఈనెల 21వ తేది శనివారం నుండి 28వతేది శనివారం వరకు కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు గ్రామపెద్దల సహకారంతో రాష్ట్రస్థాయి 23వ ఆర్.సి.సి.క్రికెట్ టోర్న మెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రికెట్ టోర్నమెంటును 21వతేది ఉదయం మాజీఎమ్మెల్యే కదిరి బాబురావు ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈపోటీల్లో ప్రథమ బహుమతి కదిరిప్రకాశరావు బ్రదర్స్ 75,116 రూపాయలు షీల్డ్, రెండవ బహుమతి మునగల వెంకటనారాయణరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి 45,116 రూపాయలు షీల్డ్, మూడవ బహుమతి కదిరిరత్నం కుమారుడు శివ 25,116 రూపాయలు షీల్డ్,నాలుగవ బహుమతి రావూరినారయ్య కుమారులు 15,116 రూపాయలు షీల్డ్ అందజేయనున్నట్లు అదేవిధంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు వసతులు దాతలు గ్రామపెద్దలు సహకరిస్తున్నట్లు తెలిపారు. మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను యువత, క్రీడాకారులు, క్రీడాభిమానులు, గ్రామపెద్దలు, గ్రామస్థులు ప్రతిఒక్కరు పాల్గొని టోర్నమెంట్ విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్ నందు పాల్గొను జట్లు ఈనెల 20వతేది శు క్రవారం సాయంత్రంలోపు ఎంట్రీఫీజు 1000 రూపాయలు ఫోన్ పే, గూగుల్ ఫే ద్వారా చెల్లించి జట్టుపేర్లు నమోదు చేసుకోవాలని వివరాలకు 9493355202, 7013898748 నెంబర్లకు ఫోన్ చేయగలరని టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు.



# 'ప్రజాదర్బార్'లో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ, పట్టణ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకి తెలిపారు. అందులో కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించగా, మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం ఆర్ ఎఫ్ సహాయ నిధి క్రింద కొంత మందికి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల వారిని ఉద్దేశించి వారి వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నారని "ప్రజల వద్దకే పాలన" అనే ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయిలో గ్రీవెన్స్ రెడ్రెస్సల్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులతో పాల్గొని ఎమ్మెల్యేకి అర్జీలు అందించారు.



## ఇమామ్‌లకు నూతన వస్త్రాలు పంపిణీ

అద్దంకి, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామ మసీదు ఇమామ్‌లకు, మౌజన్‌లకు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐటీడీపి నియోజకవర్గ అధ్యక్షుడు కరిముల్లా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన గౌరవ వేతన బకాయిలను వెంటనే విడుదల చేసిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం జరిగిన ఇఫ్తార్ విందులో ఇచ్చిన హామీ మేరకు రాత్రికి రాత్రే నిధులు విడుదల చేయడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో షేక్ బడావలి, ఆదినారాయణ, రఫీ, పాంటింగ్, మస్తాన్ వలి, చాంద్ బాషా, బుజ్జి మరియు మసీదు కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పరుగులు పెడుతున్న అభివృద్ధి పనులు

పర్చూరు, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని నూతలపాడు గ్రామం లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహకారంతో మంగళవారం రూ. 10 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. మౌలిక వసతుల కల్పనకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పెద్దపీట వేస్తున్నారని పిఏసిఎస్ ఛైర్మన్ విన్నకోట సతీష్ అన్నారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు. గత ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని తెలిపారు. గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం పూర్తయితే రవాణా వ్యవస్థ మెరుగుపడి గ్రామాలు అభివృద్ధి బాట పడతాయని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక ఉమ్మడి కోట మీ నాయకులు పాల్గొన్నారు.

## చీరాలలో మెగా జాబ్‌మేళా: ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: చీరాలలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యాన నిర్వహించిన మెగా జాబ్ మేళాను చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య యాదవ్ మంగళవారం ప్రారంభించారు. ఈ మేళాలో మొత్తం 21 కంపెనీలు పాల్గొని వివిధ విభాగాల్లో నియామకాలకు అవకాశాలు అందించాయి. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న 700 మందికి పైగా నిరుద్యోగ యువతియువకులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ, యువతకు స్థానికంగా ఉద్యోగ అవకశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా అనేక మందికి ఉపాధి అవకాశాలు దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.అదే గతంలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా 1800 మందికి నిరుద్యోగ యువతి యువకులు ఉద్యోగాలు సాధించారని ఎమ్మెల్యే వెల్లడించారు. కౌతరపు జనార్ధన్ చీరాల మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు మున్సిపల్ వైస్ ఛైర్మన్ సుబ్బయ్య గారు మున్సిపల్ కౌన్సిలర్లు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి గ్రామంలో సురక్షిత మంచినీటిని అందిస్తాం

రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో గ్రామ గ్రామాన జల జీవన్ మిశ్రమం ద్వారా సురక్షిత మంచినీటిని అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు మంగళవారం మండలంలోని చెన్నుపల్లి వారి పాలెం పంచాయతీలో జలజీవరం మిషన్ ద్వారా మంచినీటి పైప్ లైన్ కు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో వేసవి సమయంలో మంచినీరు దొరకక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి వెళ్లగానే వెంటనే స్పందించి జల జీవన మిషన్ ద్వారా 36 లక్షల రూపాయలతో 400 పైపులైనులు బోరును తవ్వి వేసవిలో మంచినీరు సమృద్ధిగా అందిస్తామని తెలిపారు ప్రతి ఒక్కరు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిని గుర్తించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్తిరెడ్డి జయరామయ్య మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రవిబాబు, గ్రామీణ మంచినీటి సరఫరా అసిస్టెంట్ ఇంజనీర్ గోపాలకృష్ణ, కైతేపల్లి వ్యవసాయ సొసైటీ అధ్యక్షులు వడ్డీ లక్ష్మా జి, గంగడి పాలెం మాజీ సర్పంచ్ చిప్పల పార్థసారథి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ విద్యుత్తుపై విజిలెన్స్ తనిఖీలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అక్రమ విద్యుత్ వాడకంపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు మంగళవారం ముండ్లమూరు మండల పరిధిలో బృందాలు గా విస్తృత తనిఖీలు చేపట్టి అనేక రకాల కేసులు నమోదు చేయటమే కాకుండా అపరాధ రుసుము వేసినట్టు ఒంగోలు విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి హైమావతి తెలిపారు.11 మంది అధికారులు,.62 మంది సిబ్బంది, 35 బృందాలుగా ఏర్పడి మండలం లో విద్యుత్ సర్వీసులు తనిఖీ చేసారు. మీటర్లు ఉండి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 7 గురికి 63 వేలు అనుమతి కన్నా అధిక కేటగిరి లో విద్యుత్ వాడుకుంటున్న 6 గురికి 66 వేలు అనుమతి ఒచిన లోడు కంటే అదనముగా విద్యుత్ వాడుతున్న 22 గురికి రూ 2 లక్షల 44 వేలు మరియు బిల్లింగ్ తప్పిదాలు 4 గురికి 20 వేలు మొత్తం 52 మంది 4 లక్షల 16 వేలు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. విద్యుత్ తనిఖీ లు విద్యుత్ చట్టంకు లోబడి ఉంటాయన్నారు. విద్యుత్ చౌర్యం పై ఫిర్యాదులను 944081 2358, 9440812359 నెంబర్ల ద్వారా పూర్తి సమాచారాన్ని నేరుగా గాని వాట్సాప్ ద్వారా గాని తెలియజేయాలన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.శ్రీనివాసులు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.రవి కుమార్, విజిలెన్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వర్లు, గన్నా నారాయణ, దర్శి డివిజన్‌లోని అసిస్టెంట్ ఇంజనీర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.




## పౌష్టికాహారంతో పరిపూర్ణ ఆరోగ్యం

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఆహారము, పోషణ, ఆరోగ్యము, నీరు మరియు పరిశుభ్రత కార్యక్రమాలపై గ్రామ సంఘస్థాయి హెల్త్ సబ్ కమిటీలకి శిక్షణ కార్యక్రమం వెలుగు కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ మాట్లాడుతూ మానవ అభివృద్ధి విభాగంలో అభివృద్ధి చెందాలి అంటే ముఖ్యంగా మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని తెలిపారు. ఇంకొల్లు సిడిపిఓ సులోచన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామీణ స్థాయిలో న్యూట్రి గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలు తినటం వల్ల ఆరోగ్యానికి పిల్లలు ఎదుగుదలకు రక్తహీనత నివారణకు గర్భిణీ బాలింతలకు కావలసిన సూక్ష్మ పోషకాలాన్ని అధికంగా ఉంటాయని వివరించారు. ఏపీఎం అనూరాధ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఒక గ్రామ సంఘాన్ని మోడల్ వివోగా తయారు చేసుకోవాలని కోరారు. అన్ని గ్రామ సంఘాల కమిటీ మెంబర్స్, గ్రామ సంఘ అసిస్టెంట్లు , సీసీలు మరియు అకౌంటెంట్ పాల్గొన్నారు.

## బ్యాంకు లింకేజీ రుణాలపై మహిళలకు అవగాహన



చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించినట్లు చుండూరు సెక్టార్ సూపర్వైజర్ శకుంతల తెలిపారు. మంగళవారం మిషన్ శక్తి 20 రోజులలో భాగంగా దుండిపాలెం గ్రామంలో మహిళలకు కిశోర బాలికలకు స్కిల్ డెవలప్మెంట్, ఎంప్లాయ్మెంట్,బ్యాంకు రుణాలు, లింకేజీ రుణాలపై అవగాహన సదస్సు జరిగింది.ఈ సదస్సులో శకుంతల మాట్లాడుతూ ముద్రలోను,లక్ పతి,స్త్రీ నిధి పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలన్నారు. మహిళల డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు తీసుకుని తమ ఇంటి వద్దనే వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.బ్యాంక్ అధికారులతో సంప్రదిస్తూ సబ్సిడీ రుణాలను తీసుకొని తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలి అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు నాగేంద్రమ్మ,హైమావతి, ఎం ఎస్ కె మంజు కల్పన,వివోఏ రమణ,డ్వాక్రా మహిళలు,కిశోర బాలికలు పాల్గొన్నారు.



## పావులూరులో రైతన్న మీ కోసం

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలంలోని పావులూరు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. అగ్రికల్చరల్ మార్కెట్ యార్డ్ పర్చూరు ఛైర్మన్ గుంజి వెంకట్రావు, మండల వ్యవసాయ అధికారి ఎన్.మేరమ్మ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యాన్ని రైతులకు వివరించారు. అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. రైతులకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు వేసుకోవాలని, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు గురించి రైతులకు అవగాహన కల్పించారు. నక్కలపాలెం రైతులు శ్రీనివాసరావు, పావులూరు గ్రామ వ్యవసాయ సహాయకులు కిషోర్, ధీరజ్ పాల్గొన్నారు.

## ఐదోతరగతి గురుకుల పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అమ్మనబ్రోలు గ్రామంలో గల ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ బాలికల గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో 80 సీట్లలో ప్రవేశానికి అర్హులైన బాలికల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.సరుణ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈనెల 21 లోగా హ్టూం://ఖజావం.ఖజాఎటం.అఅ వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 8712625043 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని రామగోపాలపురం పంచాయితీ, కమ్మపాడు గ్రామంలో రెడ్డం రాజశేఖర్ ఇంటికి వెళ్ళి ముఖ్యమంత్రి సహాయనిధి రూ. 25వేలు మంజూరు అయిన చెక్ ను మండల తెలుగుదేశం అధ్యక్షులు కేలమేంద్ర భూపాల్ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి.వెంకరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు అక్కి శ్రీనువాసులు రెడ్డి, రెడ్డం రమణా రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రెడ్డెం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయకు జ్ఞానేశ్వర్ ఎంపిక



కొండెపి, మేజర్‌న్యూస్: కొండెపి పంచాయతీ పరిధిలోని దాసిరెడ్డి పాలెం ఎంపీపీ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న నలమాల జ్ఞానేశ్వర్ అనే విద్యార్థి ఒంగోలు నవోదయ పాఠశాలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం జ్ఞానేశ్వర్‌కి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయురాలు దైవకృపను మండల విద్యాశాఖ అధికారి సురేఖ రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

# మళ్లీ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

## పొగాకు ఉత్పత్తులపై విధించిన పన్నుపై మరో పన్ను తగ్గించేలా కృషి చేస్తాం

## ఎంపి మాగుంటను కలిసిన నల్లరేగడి పొగాకు రైతుల సంక్షేమ సంఘం రైతులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మంగళవారం ఒంగోలులోని ఆయన కార్యాలయంలో నల్లరేగడి నేలల పొగాకు రైతుల సంక్షేమ సంఘం రైతులు మర్యాదపూర్వకంగా కలిశారు. పొగకు ఉత్పత్తులపై విధించిన పన్నుపై మరో పన్నును తగ్గించమని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలుదఫాలుగా సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి జరిగే నష్టాన్ని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. సిగిరెట్ల ఉత్పత్తి దారులతో పాటు ఎగుమతి దారులు కేంద్ర మంత్రిత్వ శాఖ అధికారులను కలిసి జరిగే ఇబ్బందిని ఇప్పటికే వివరించడం జరిగిందన్నారు. ఈనెల 25వ తేదీ నుండి వేలం ప్రక్రియ ప్రారంభం అవుతుందని కర్నాటక పరిస్థితి చూస్తు మాకు ఆందోళన కలుగుతుందని రైతులు ఎంపి మాగుంట దృష్టికి తీసుకొచ్చారు. మళ్లీ ఢిల్లీ వెళ్లి సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.



## రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: రెవెన్యూ సమస్యల పరిష్కారంలో సాగదీత ధోరణి సరికాదని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు, సర్వేయర్లతో మంగళవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన రెవెన్యూ కాన్ఫరెన్సులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరిస్తూ వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయి సిబ్బంది కూడా దిశగా చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 22(ఏ) కేసులపై మరింత దృష్టి సారించాలని స్పష్టం చేశారు. మ్యుటేషన్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి అవసరమైన ఈ-కేవైసీ ప్రక్రియను లోపాలు లేకుండా చేయాలన్నారు. కేవలం కిందిస్థాయి సిబ్బందికే అప్పగించకుండా తహసిల్దార్లు కూడా రెగ్యులరుగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ ఆదేశించారు. దీనికి ముందుగా సిసిఎల్ఏ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువైన నాలుగు వారాల్లోగా 22(ఏ) కేసులను పరిష్కరిస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమాలలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డి.ఆర్.ఓ. బి.ఓబులేసు, కందుకూరు సబ్ కలెక్టర్ డి. హిమవంశీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలు చించడం వైసిపికి అలవాటే

## నియోజకవర్గం నుంచి ప్రజలే తరిమికొడతారని హితవు

## మండల పార్టీ అధ్యక్షులు తాతా ఏడుకొండలు ఆగ్రహం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ప్రశాంతమైన నియోజకవర్గంలో రౌడీయిజానికి నాంది పలుకుతున్నారని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపటానికి మంత్రి అనగాని సత్యప్రసాద్ శ్రమిస్తుంటే వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పిటా నాగమోహన్‌కృష్ణ పట్టణంలో రౌడీలను వెంటబెట్టుకుని అలజడి సృష్టిస్తూ విష సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారని చెరుకుపల్లి మండల పార్టీ అధ్యక్షులు తాతా ఏడుకొండలు ఆరోపించారు. మంగళవారం టీడీపీ పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామితో కలసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏడుకొండలు మాట్లాడుతూ ఫ్లెక్సీలను అధికారులు తొలగిస్తే మంత్రి ఫ్లెక్సీలను సాక్షాత్తు వైసిపి ఇంచార్జి రౌడీలను వెంటబెట్టుకుని వాటిని చించడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. నియోజకవర్గంలో అలజడి సృష్టించాలని ప్రయత్నాలు చేస్తే మంత్రి అనగాని సత్యప్రసాద్ సహించరనే విషయాన్ని కూడా గుర్తుంచుకుంటే మంచిదన్నారు. నియోజకవర్గంలో విష సంస్కృతిని పోషించడానికి జగన్మోహన్ రెడ్డి ఇలాంటి సమన్వయకర్తను నియమించారని వారి పని దాడులు చేయడమేనని అవినీతి పునాదులపై ఏర్పడ్డ పార్టీ వైసిపి అని ఆ పార్టీలో చేరే వారంతా అవినీతికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారుతారని ఆరోపించారు. ప్రజా సేవ చేయడానికి వచ్చిన వారు రౌడీలను వెనకేసుకుని ప్రజల భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తే చైతన్యం కలిగిన రేపల్లె నియోజకవర్గ ప్రజలు అంత తేలికగా వారి మాయమాటలు మోసపు మాటలు పట్టించుకోరనే సంగతి తెలుసుకోవాలని సూచించారు. ప్రజలపై విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తే నియోజకవర్గం నుంచి ప్రజలు తరిమి కొడతారనే విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు కళ్ళు తెరుచుకుని రౌడీ మూకలతో కాకుండా సరైన రాజకీయాలు చేయాలని సూచించారు. ఫ్లెక్సీలు చించడం వైసిపి అజ్ఞానులు వారి ఉనికినీ కాపాడుకునేందుకే ఫ్లెక్సీలను చించి అల్లర్లు సృష్టిస్తున్నారని రానున్న కాలంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. మంత్రి అనగాని ఇలాంటి చిల్లర రాజకీయాలు తెలియవు కాబట్టే నియోజకవర్గ ప్రజలు హ్యాట్రిక్‌ను అందించారని రేపల్లె గడ్డ అనగాని అడ్డ అన్న సంగతి కూడా గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషాడపు కుమారస్వామి, లుక్క గుడారవెంకయ్య, పడమట వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.





## మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యత

### ఇఫ్తార్ విందులో ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్, కలెక్టర్ రాజాబాబు, ప్రజాప్రతినిధులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రంజాన్ నేపథ్యంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ ఇందులో ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గుంటూరు రోడ్డులోని పీఏజీ కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ పి. రాజాబాబు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయకుమార్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ ముప్పవరపు సుచిత్ర, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పార్ధసారథి, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ముస్లింలకు ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇఫ్తార్ విందులో ముస్లింలతో కలిసి కలెక్టర్, ఇతర ప్రజా ప్రతినిధులు భోజనం చేశారు.

## 'దివ్యాంగ శక్తి'కి నేడు సీఎం శ్రీకారం



పర్చూరు, మేజర్‌న్యూస్: దివ్యాంగుల సంక్షేమం, వారి స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు బుధవారం మంగళగిరిలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 11.16 లక్షల మంది దివ్యాంగులు నేరుగా లబ్ధి పొందనుండగా, సహాయకులతో కలిపి మొత్తం 12.76 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఈ పథకం వర్తిస్తుందని, ఇప్పటివరకు ఉన్న పరిమితులను విస్తరించి 4 నుంచి 21 రకాల వైకల్య వర్గాలకు ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. దివ్యాంగులతో పాటు ప్రయాణించే సహాయకులకు 50 శాతం టికెట్ రాయితీ కల్పించడం ద్వారా వారి ప్రయాణాన్ని మరింత సులభతరం చేశామని తెలిపారు.





# ఒంగోలు సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి



**మొదటి పేజీ తరువాయి** నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 50వ డివిజన్ వుడ్ కాంప్లెక్స్ వద్ద రూ.1.31 కోట్లతో నిర్మించిన సీసీ డ్రైన్ ప్రారంభోత్సవం చేశారు. 32వ డివిజన్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద రూ.4.50 కోట్లతో స్మార్ట్ స్ట్రీట్ ఫుడ్ పార్కునిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 26వ డివిజన్ కోర్ట్ సెంటర్ వద్ద రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రూ.25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. 24వ డివిజన్ బండ్లమిట్ట సెంటర్ వద్ద రూ.7.50 లక్షలతో నిర్మించిన నంది విగ్రహాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ నగరంలో ఒకేరోజు సుమారు రూ.18 కోట్ల విలువైన పనులను ప్రారంభించడం, శంకుస్థాపనలు చేయడం శుభపరిణామమని చెప్పారు. ఒంగోలు నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం తమ ప్రధాన లక్ష్యం అని వివరించారు. ప్రతి డివిజన్‌లో మౌలిక వసతులను మెరుగుపరుస్తూ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఎఎంసి చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, టిడిపి నగర అధ్యక్షులు బండారు మదన్, ఏడో డివిజన్ కార్పొరేటర్ దాచర్ల రమణయ్య, పలు డివిజన్‌ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.



## ముస్లీంల సంక్షేమానికి పెద్దపీట



**మొదటి పేజీ తరువాయి** రూ.45 కోట్లు నేడు విడుదల చేశామన్నారు. ఉర్దూ ఘర్, షాదీఖానాల నిర్మాణాలకు రూ. 2.85 కోట్లు మంజూరు చేశామన్నారు. అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాం, హజ్ యాత్రకు వెళ్ళే పేద ముస్లింలకు ఆర్థిక సాయం అందిస్తున్నాం. ముస్లిం మైనార్టీలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని విధాల అండగా ఉన్నారని మంత్రి స్వామి అన్నారు.

# మరుగుదొడ్లు త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ప్రజల సౌకర్యార్థం కలెక్టరేట్ ఆవరణలో నిర్మి స్తున్న సామాజిక మరుగుదొడ్లు త్వరగా పూర్తిచే యాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్‌కుమార్ ఆదేశించారు. కలె క్టరేట్ ఆవరణలో నిర్మిస్తున్న సామా జిక మరుగుదొడ్ల భవన సముదా యాన్ని కలెక్టర్ మంగళవారం పరిశీ లించారు. కలెక్టరేట్ కు వచ్చే ప్రజల కొరకు సామాజిక మరుగు దొడ్లు నిర్మిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు



ఎలాంటి అసౌకర్యం కలగ కుండా సామా జిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నా మన్నారు. స్వచ్ఛభారత్ కార్పొరేషన్ నుంచి రూ.21లక్షలు, డి ఎం ఎఫ్ నిధి నుంచి రూ.9 లక్షలు కేటాయిం చినట్లు తెలిపారు. రూ.30 లక్షల నిధులతో నిర్మిస్తున్న 20 మరుగు దొడ్లు, 20 యూరినల్స్, సింక్‌లు, కొళాయి కనెక్షన్లు, నీటి వసతి సౌక ర్యాలను ఆయన పరిశీలిం చారు. పురుషులు, స్త్రీలకు వేర్వేరుగా మరు గుదొడ్లు, యూరినల్స్ ఏర్పాటు చేయ డాన్ని పరిశీలించిన ఆయన ప్రహరీ గోడ నిర్మించాలని ఆదేశిం చారు. భవన సముదాయంలో ఎగ్జిస్టెడ్ ఫ్యాన్లు, వంటి తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. భవన సముదాయానికి బోర్డు, ప్రహరీ గోడ వెలుపల వైపు చిత్రాలు వేయిం చా లని, వారంలో పనులు పూర్తి చేయా లని సంబం ధిత ఇంజినీరింగ్ అధికా రులను ఆదేశిం చారు. ఆయన వెంట ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్ఇ అనంత రాజు, డీఈ, ఎఇ, గుత్తేదారుడు ఉన్నారు.



## మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలి: సూపర్వైజర్ ఫజరున్నిసా

కొల్లూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అందజేస్తున్న బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని దోనేపూడి సెక్టార్ సూపర్వైజర్ ఫజరున్నిసా అన్నారు. మంగళవారం పోతర్లంక అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలలో భాగంగా డ్వాక్రా మహిళలకు కిశోర బాలికలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో సూపర్వైజర్ మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా అనేక రుణాల ను అందిస్తుందని ఆ రుణాలను తీసుకోనీ తన జీవనోపాధిని మెరుగుపరుచు కోవాలన్నారు. బ్యాంక్ అధికారుల కలుసుకొని చిన్న చిన్న వ్యాపారాల కు అవసరమైన రుణాలను పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలనలో బక్రా సభ్యులు సహాయ సహకారాలు అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వ అందజేస్తున్న పౌష్టికాహార కిట్లను గర్భవతులు బాలింతలు పిల్లలు సద్విని యోగం చేసుకొని మెరుగైన ఆరోగ్యం పొందాలన్నారు. ఎం ఎస్ కె శివ నాగిని, అంగన్వాడి కార్యకర్తలు విజయ లక్ష్మి, చిన్నమ్మాయి, మహిళలు కిశోర బాలికలు పాల్గొన్నారు.



## కౌన్సిలర్ పదవి ఎంతో తృప్తినిచ్చింది

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజలకు సేవ చేయాలనే కోరిక కౌన్సిలర్ పదవి ద్వారా తీరిందని మూడో వార్డు కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో తన ఐదు సంవత్సరాల కౌన్సిలర్ పదవి కాలం పూర్తయిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ వైస్ చైర్మన్ లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, తూనుగుంట్ల కాశి విశ్వనాథ్ గుప్తా మున్సిపల్ అధికారులు చేతుల మీదుగా చదలవాడ దంపతులు సత్కరింపబడిన తర్వాత కౌన్సిలర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తన వార్డులో ప్రజాప్రతినిధులు సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అదేవిధంగా స్థానిక ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకున్న తృప్తి కలిగిందని తెలిపారు ఇంతటి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావుకు సహకరించిన పురపాలక పాలక మండలి సభ్యులకు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం

భట్టిప్రోలు, మేజర్ న్యూస్: దివ్యాం గులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌక ర్యం కల్పించే"దివ్యాంగ శక్తి"పథకం బుధ వారం ప్రారంభమవుతుందని దివ్యాంగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలా జోజి బాబు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో జోజి బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళగిరిలో ఈ పథకాన్ని ప్రారంభించ ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 11.16 లక్షల దివ్యాంగులకు కూటమి ప్రభుత్వ ఉగాది కానుక అందిస్తున్నట్లు జోజి బాబు తెలిపారు. దివ్యాంగులకు సహాయకులుగా వచ్చే వారికి 50 శాతం టిక్కెట్ రాయితీ కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు ఈ పథకం వర్తిస్తుందని పేర్కొ న్నారు. బుధవారం మధ్యాహ్నం మూడున్నర



గంటలకు వేమూరు రైల్వే గేటు వద్దకు ప్రతి ఒక్క దివ్యాంగులు వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా వేమూరు శాసనసభ్యులు రాష్ట్ర మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు అన్నారు. ఈ సమావేశంలో రేపల్లె నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షులు మంచాల స్టాలిన్, బుసా శ్రీనివాస్, డొక్కు పోతురాజు, కనపర్తి పుల్లారెడ్డి, ఆలా శ్రీని వాసరావు, వీసం చిన్నమాల కొండయ్య, కుంచాల కోటేశ్వరరావు, గుంజ ముసలయ్య పాల్గొన్నారు.

## దారుణ సంఘటనలకు నిరసనగా వైసిపి ర్యాలీ

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హయాంలో ఎక్కడ చూసినా డ్రగ్స్, ఆడపిల్లలను వేధిం చడం అధికార బలంతో లొంగదీసు కోవడం వంటి దారుణమైన సంఘ టనలు చోటు చేసుకుంటున్నాయి. నేపథ్యంలో మంగళవారం జిల్లా ఇన్చార్జి మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో పట్టణంలోని రథం బజార్లో వైయస్సార్



సిపి కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు నిరసన ర్యాలీ ప్రదర్శించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి వినతి పత్రం సమర్పించారు. నాగార్జున మాట్లాడుతూ తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడవలసిన ప్రభుత్వం తప్పులను కప్పిపుచ్చుతూ కూటమి ప్రభుత్వం దారుణాలను చేస్తున్నాయని ప్రశ్నించిన వారిని అరెస్టు చేపిస్తున్నారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వానికి బుద్ధి కలగాలని బాపట్ల జిల్లా వైయస్సార్ సిపి ఆరు నియోజకవర్గాల ఇన్చార్జులతో కలిసి నిరసన తెలిపారు, ఈ ర్యాలీలో బాపట్ల వైయస్సార్ సిపి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి, రేపల్లె ఇన్చార్జి పేట నాగమోహన్ కృష్ణ, అద్దంకిని ఇంచార్జి చింతలపూడి అశోక్ కుమార్, వేమూరు ఇంచార్జ్ వరకుటి అశోక్ బాబు, పార్టీ పట్టణ ముఖ్య నాయకులు కోకి రాఘవరెడ్డి, మోదుగుల బసవ పున్నారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, చెచ్చయ్య, మన్నే పాపారావు తదితర వైఎస్ఆర్ సిపి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంశంపై అవగాహన

బాపట్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముత్తాయి పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఆదేశాల ప్రకారం శక్తి టీం పాఠశాల విద్యార్థులకు గుడ్ టచ్ -బ్యాడ్ టచ్ అంశంపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు బాల్య దశలోనే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగించుట తద్వారా ఇతరుల మోసాలకు బలికాకుండా ముఖ్యంగా బాలికలు తమను తాము కాపాడుకోగలుగుతారని అన్నారు. శక్తి టీం లీడర్ ఏ ఎస్ ఐ సుభాని సాహెబ్ మాట్లాడుతూ నో, గో, టెల్ పదాలను గుర్తు పెట్టుకొని అనగా ఇతరులు ముట్టుకోకుండా,



చెడు వ్యక్తులకు దూరంగా, బ్యాడ్ టచ్ జరిగితే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు చెప్పాలి. కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ బాణావతి కుటుంబ నాయక్, పాఠశాల సహోపాధ్యాయులు సిహెచ్ రమాదేవి, బి విజయలక్ష్మి, డి వందనకు మారి పాఠశాల యాజమాన్య కమిటీ చైర్పర్సన్ క్రి. అరుణ బాల బాలికలు పాల్గొన్నారు. శక్తి టీం వారు ప్రదర్శించిన గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పోస్టర్లు అందర్నీ ఆలోచింపజేసినవి.



## పోషకాహార కిట్టుతో బిడ్డలకు మెరుగైన భవిష్యత్తు

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న పోషకాహార కిట్లను సరైన విధానంలో వాడుకుంటే బిడ్డలకు ఆరోగ్యం, మెరుగైన భవిష్యత్తు ఉంటుందని సెక్టార్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు. మంగళవారం మిషన్ శక్తి - 20 రోజులలో భాగంగా పొదుపు సంఘాల కార్యాలయంలో వివోలతో ఆర్థిక మరియు ఆహార, పోషణ గురించే మహిళలకు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అమృతవాణి మాట్లాడుతూ కుటుంబంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలి అంటే స్త్రీ పాత్ర బలమైనది అన్నారు. కిశోరీ దశ నుంచి ఆరోగ్య పరిశుభ్రత పోషణ విద్య విషయాలలో బాలికలకు అవగాహన కల్పించినట్లయితే బాల్య వివాహాలు జరగకుండా వాళ్ళ వాళ్ళ కాళ్ళ మీద నిలబడతారన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తయారు చేసుకునే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శోభన్ బాబు, సీసీలు శిరీష, శ్రీనివాస్, అంగన్వాడి కార్యకర్తలు సరోజిని, వివో లు, డ్వాక్రా మహిళలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.




## పంచాయతీల సుస్థిరాభివృద్ధిపై శిక్షణ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి పంచాయతీ ఆదాయ వనరులు పెంచ్చు కోవడం ద్వారా అభివృద్ధి సాధించవచ్చని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో వార్డు మెంబర్లు, ఎంపీటీసీలకు పంచాయతీలు సుస్థిరాభివృద్ధిపై శిక్షణ తరగతులు నిర్వహి ంచారు. తొలుత మహాత్మాగాంధీ, బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీలు ఐనంపూడి శ్రీనివాసరావు, పద్మావతి, రిసోర్స్ పర్సన్ పావని తదితరులు పాల్గొన్నారు.



## కార్డు సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: విద్యార్థులు విపత్తులను ఎదుర్కొనే సమయంలో తగు సూచనలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అగ్నిమాపక శాఖ అధికారి సుబ్బారావు తెలియజేశారు. మంగళవారం వరహాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్డు సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వృత్తి విద్య కోర్సులు మరియు విపత్తులను ఎదుర్కొనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అగ్ని ప్రమాదాలు సంబంధించి సమయాల్లో లేదా గ్యాస్ మంటలు చెలరేగే సమయాల్లో ఒక విధంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో కార్డు సంస్థ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, అనిత, మేర్చి ఏంజెల్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేటేరు మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

రేపల్లె, మేజర్‌న్యూస్: కులమతాలకు అతీ తంగా అన్నదమ్ముల కలిసిమెలిసి జీవిస్తూ ఎదుటి వారి కష్టసు ఖాలలో భాగస్వాములు అవ్వ



డం ఎంతో ఆనందదాయ కమని పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు అన్నారు. మంగళవారం రేపల్లె పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో పే టే రు లో మసీదు వద్ద పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందచేసారు. ఈకార్యక్రమంలో షేక్ బాజీ , అహమ్మద్ అలీ, షేక్ రసూల్ మసీదు కమిటీ సభ్యులు తో పాటు ఆదర్శ వేదిక సభ్యులు కె నటరాజ్, కే ఆనంద రావు, కే వేంకటేశ్వర రావు, బి.వి మోహన రావు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## పి.ఎన్.వరం, గుడిపాటిపల్లిలో 'రైతన్న మీకోసం'

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు గౌరవ మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి పందువనాగులవరం మరియు గుడిపాటిపల్లి గ్రామంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ లబ్ధిదారుల గృహాలను దర్శించి వారికి ప్రభుత్వం తరుపున అందుతున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం లబ్ధిదారులతో సమావేశం ఏర్పరిచి రైతులు రాజును చేయటానికి చేయడానికి గౌరవ ముఖ్యమంత్రివర్యులు సూచించినటువంటి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు అను ఐదు ప్రధాన దిశల్లో ప్రభుత్వం కార్యచరణ అమలు చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, నియోజకవర్గం రైతు అధ్యక్షులు అక్కి శ్రీనివాసులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, మండల రైతు అధ్యక్షులు కేసరి రమణ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటేశ్వర్లు, తుమ్మ వెంకటరత్నం, ముక్కు శ్రీనివాసులు, వెన్న రమణరెడ్డి, కట్టుకురీ మదర్సాహెబ్, కల్లు వెంకటేశ్వర్లు వెలిగండ్ల మండల వ్యవసాయ అధికారి తమ్మినేని శిల్ప, ఏఈఓ ఎన్.పుల్లయ్య, విఏఏ కెవి, బ్రహ్మం, కె.స్టీఫెన్, ఏహెచ్‌ఏ అఖిల, వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## దేవస్థానం వేలంపాటల ఆదాయం రూ.19,94,100లు

సిఏస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు వివిధ దుకాణాలు నిర్వహించుకునేందుకు మంగళవారం నిర్వహించిన టెండర్ కం బహిరంగ వేలంపాటలకు ఏడురకాలకు 19,94,100 రూపాయలు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజ నరసింహబాబు తెలిపారు. మంగళవారం దేవస్థానం ఆవరణలో దేవాదాయ అధికారి జి.సత్య నారాయణ పర్యవేక్షణలో ఈఓ నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆది నారాయణ సమక్షంలో వేలంపాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయలు పూజాద్రవ్యాలు అమ్ముకునేందుకు 7,30,000 ఫ్యాన్సీ వస్తువులు అమ్ముకునేందుకు 4,28,000 గ్యాస్ పొయ్యి అద్దెకు ఇచ్చుకునేందుకు 3,15,000 గాజులు అమ్ముకునేందుకు 2,20,000 చిల్లర సరుకులు అమ్ముకునేందుకు 2,30,000 పడిబియ్యం పొగుచేసుకునేందుకు 55,000 పాదరక్షలు భద్రపరుచుటకు 10,100 రూపాయలు కలిపి మొత్తం 19,94,100 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈఓ శ్రీగిరిరాజ నరసింహ బాబు తెలిపారు. అదేవిధంగా చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఉదయం నుండి రాత్రివరకు దేవస్థానం మూసివేయబడునని తిరిగి బుధవారం ఉదయం యధావిధిగా పూజలు జరుపబడునని భక్తులు గమనించగలరని ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పాటదారులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



## టిడిపి అధ్యక్షురాలిని పరామర్శించిన నాయకులు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గోకులం గ్రామం వెలిగండ్ల మండల తెలుగు మహిళా అధ్యక్షరాలు మంగమ్మ గత నాలుగు రోజుల క్రితం తోటలో పనికి వెళ్లే క్రమంలో క్రింద పడి కాలు విరగటం జరిగింది. విషయం తెలియడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు కీసర రమణా రెడ్డి, టీడీపీ నాయకులు యారవ చెంచీరెడ్డి తదితరులు ఉన్నారు.

# అక్రమ కేసులకు భయపడవద్దు పార్టీ అండగా ఉంటుంది



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె నియోజకవర్గనికి వైఎస్ఆర్సిపి ఇన్చార్జిగా తొలిసారిగా శనివారం నాడు రేపల్లె పట్టణంలోనికి విచ్చేసిన పీటా మోహనకృష్ణ కి స్వాగతం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను 24 గంటలు గడవక ముందే మున్సిపల్ అధికారులు తొలగించడం పట్ల బాపట్ల జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మెరుగు నాగార్జున ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి సమాచారం నోటీసులు ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని ఇందుకు నిరసనగా సోమవారం నాడు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ను కలిసేందుకు సమన్వయకర్త పీటా నాగమోహన్ కృష్ణ ఇతర నాయకులు మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళగా కమిషనర్ అందుబాటులో లేరని సరైన స్పందన అధికారుల వద్ద నుండి వివరణ లేకపోవడం శోచనీయమని నాగార్జున అన్నారు. అక్రమంగా అన్యాయంగా 26 మంది పై పోలీసు వారు కేసులు నమోదు చేయడం అన్యాయమని అంటూ కేసులకు భయపడేది లేదన్నారు. తమ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టిన కుట్రలు కుతంత్రాలు అధికార పార్టీ నాయకులు చేసినప్పటికీ తమ పార్టీ ఎదుర్కొనేందుకు అన్ని విధాల సన్నద్ధంగా ఉందని కార్యకర్తలు ఎలాంటి అధైర్యానికి కేసులకు భయపడవద్దని నాగార్జున అన్నారు. ఫ్లెక్సీలు తొలగింపు విషయములో మునిసిపల్ అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడం సరైన విధానం కాదని న్యాయపరంగా తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తూనే ఉంటామని తప్పుడు కేసులు బనాయించిన వాటిని ఎదుర్కొని రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని నాగార్జున అన్నారు. వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ పట్టణ సీఐ మహిళలని చూడకుండా జాకెట్లు పట్టుకుని చీర పైట చెంగు పట్టుకుని లాగటం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని ఎల్లకాలం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండదని ప్రభుత్వాలు మారుతూ ఉంటాయన్న సంగతి గుర్తుంచుకుంటే చాలు అన్నారు. సిఐ అధికారిగా కాకుండా తెలుగుదేశం కార్యకర్త లాగా పనిచేస్తున్నారని ఆరోపించారు. రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పి నాగమోహన్ కృష్ణ మాట్లాడుతూ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తే సహించేది లేదని కార్యకర్త కోసం ఎంతటి

దూరమైనా కష్టమైన నిలబడతానని ఎలాంటి తప్పుడు కేసులకు భయపడేది లేదని తెలిపారు ఏ కార్యకర్త కూడా అధైర్య పడవద్దని అందరికీ అండగా ఉంటూ నియోజకవర్గం లో వైసీపీ జెండా ఎగరవేసేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్ మోహన్, వైయస్సార్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొర్రా శ్రీనివాసరావు,జాయింట్ సెక్రటరీ లు చిత్రాల ఓబెద్, చిమటా బాలాజీ, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు అలా రాజ్ పాల్ గౌస్ అబ్దుల్ కుద్దూస్ లియాకత్ భాష పట్టణ అధ్యక్షులు కరేటి శేషగిరిరావు రూరల్ అధ్యక్షులు ఎం అనిల్ కుమార్ మహిళా విభాగం ప్రతినిధులు యువజన విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏపి బార్ కౌన్సిల్ ఎన్నికలలో జి.శాంతకుమార్ గెలుపు



రేపల్లె,మేజర్‌న్యూస్: ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐ ఏ ఎల్) రాష్ట్ర కన్వీనర్ గొర్రెముచ్చు శాంత కుమార్ విజయం పట్ల రేపల్లె కమిటీ న్యాయవాదులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. దళితుల హక్కుల కోసం జరిగేటువంటి అనేక పోరాటాలలో శాంతి కుమార్ పాలుపంచుకున్నారని అంబేద్కర్ పూలే ఆలోచన విధానంతో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ను స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల సమస్యల కోసం నిరంతర పోరాటం చేస్తున్నారన్నారు. శాంత కుమార్ విజయంతో ఏపీ బార్ కౌన్సిల్ లో ప్రశ్నించే గొంతుకను తమ ప్రతినిధిగా రాష్ట్రం లో ఉన్న న్యాయవాదులు ప్రాధాన్యత ఓట్లు వేసి పంపించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ తరపున న్యాయవాదుల సమస్యలతో పాటు సమాజంలో బహుజన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై సైతం పోరాటం చేయడానికి ఈ గెలుపు స్ఫూర్తిదాయకం అన్నారు.ఈ సందర్భంగా న్యాయస్థానాల ప్రాంగణంలో స్వీట్లు పానీయాలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సహాయ న్యాయవాదులు దారం సాంబ శివరావు కర్రా ఐజక్ యితర న్యాయ వాదులు నాలాది పోతురాజు పెరికల జీవన్ కుమార్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ కంచర్ల రవికుమార్ పెద్దపల్లి జాన్ హనోక్ దోవా రమేష్ రాంజీ ఎడ్ల గోపిరాజు మునిపల్లి సుబ్బయ్య గుంటూరు విజయ కుమారి పాల్గొన్నారు.

## ఆలకుంట శ్రీనివాసరావుకు విశిష్ట కళా పురస్కారం



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకికి చెంది న ప్రముఖ రంగస్థల నటుడు ఆలకుంట శ్రీనివాస రావుకు "పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మల విశిష్ట కళా పురస్కారం 2026"ను ఆదివారం అద్దంకిలోని పుట్టం రాజు కళాక్షేత్రంలో ఘనంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి మోటుపల్లి రామ దాసు సభాధ్యక్షత వహించారు. నాటకరంగంలో విశిష్ట సేవలు అందించిన శ్రీనివాసరావు ముఖ్యంగా చింతామణి నాటకంలో "సుబ్బిశెట్టి" పాత్రధారణతో అఖిలాంధ్రదేశంలో ప్రత్యేక ఖ్యాతిని సంపాదించిన విషయం సభలో పలువురు ప్రసంగకర్తలు కొనియాడారు. ఇప్పటివరకు సుమారు 6350కి పైగా నాటక ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకుల అభిమానం పొందిన ఆయన సేవలను సభలో విశేషంగా ప్రశంసిం చారు. ఈ సందర్భంగా సింగరకొండ దేవస్థాన చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు, గాడేపల్లి దివాకర్ దత్తు, డి.వి.యం. సత్యనారాయణ, నారాయణం బాలసు బ్రహ్మ ణ్యం, వారణాసి రఘురామశర్మ, తన్నీరు నాగేశ్వర రావు, ఆర్వీ. రాఘవరావు తదితరులు ఆలకు ంట శ్రీనివాసరావును అభినందిస్తూ నాటకరం గానికి ఆయన చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో పుట్టం రాజు శ్రీరామచంద్రమూర్తి శైలజ దంపతులు పురస్కార గ్రహీతకు రూ.5,000 నగదు, పట్టు బట్టలు, సన్మాన పత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం చింతామణి నాటకానికి సంబంధించిన లఘు ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. ఈ సన్మాన కార్యక్రమాన్ని సాహితీ కౌముది సంస్థ నిర్వహించింది.చిన్ని శ్రీమన్నారాయణ, గూడా శ్రీనివాస రెడ్డి, పి. యల్. వి. నరసింహారావు, కూరపాటి రామకోటేశ్వర రావు, కె. పాపా రావు, యు. రాజశేఖర్, నిమ్మరాజు నాగేశ్వ రావు, ఎమ్. వెంకటేశ్వర్లు, అన్నంగి సుబ్బా రావు, నర్రా గోపాలరావు, వర్యం సీతారామ శాస్త్రి, నంబూరి బాలభార్గవి, కొల్లా భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల అభ్యసన పరిశీలించిన ఎంఈఓ

సిఏస్‌పురం, మేజర్‌న్యూస్: విద్యార్థులకు క్రమశిక్షణ కలిగిన విద్యాబోధన చేయాలని ఎంఇఓ ఆర్.కొండారెడ్డి అన్నారు. మంగళవారం సిఏస్ పురం మెయిన్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ అమలుతీరు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల్లో జిఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని బుధవారం అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ సామర్థ్య పరీక్షల పోటీలు నిర్వహించాలని శనివారం క్లస్టర్ స్థాయి పోటీలు, 24వ తేది మంగళవారం మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎఫ్ఎల్ఎన్ ప్రతిభా పోటీల్లో మంచిప్రతిభ సామర్థ్యం కలిగిన విజేతలకు మెమొంటో, బహుమతులు అందజేయనున్నట్లు విద్యార్థులను లక్ష్యాలను సాధించేలా కృషిచేయాలని అదేవిధంగా నూరుశాతం పాఠశాలల్లో పిల్లలను నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉన్నారు.



## పంచాంగం ఆవిష్కరించిన ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా అర్చక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పరాభవ నామ సంవత్సర తెలుగు పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉగాది పండుగ ప్రతి కుటుంబానికి ఆనందాలు, సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అర్చకులు, బ్రాహ్మణుల సంక్షేమానికి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. ధూపదీప నైవేద్య పథకం ద్వారా రూ.10 వేల సహాయం అందించడమే కాకుండా, అర్చకులకు కనీస వేతనం కింద రూ.15 వేల చొప్పున అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి దిట్టకవి వాసుదేవ సంపత్ కుమార్ ఆచార్యులు, జిల్లా కోశాధికారి వేదాంతం కిరణ్ కుమార్ మామిడాల శ్రీనివాసరావు , మంచిలకపాటి శ్రీనివాస మణికంత శర్మ పాల్గొన్నారు.

# పక్కా గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. వేటపాలెం మండలం చేనేతపురి గ్రామాన్ని కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. పక్కా గృహాలను త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వమే నిధులు ఇస్తున్నప్పటికీ లబ్ధిదారులు నిర్మాణాలలో జాప్యంపై ఆరా తీశారు. ఉగాది నాటికి రెండున్నర లక్ష గృహప్రవేశాలు జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలు లద్దదారులు గుర్తించాలన్నారు. జిల్లాలో 6,481 పక్కా గృహాలు నిర్మాణం పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేయాలని ప్రభుత్వం సూచించిందన్నారు. జిల్లాలో గృహ నిర్మాణాలు పురోగతి లేకపోవడంపై ఆయన క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. లబ్ధిదారుల తోనూ ఆయన మాట్లాడారు. నిర్మాణాలలో జరుగుతున్న జాప్యంపై లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేటపాలెం మండలం చేనేతపురి



గ్రామంలో 254 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇప్పటివరకు 181 గృహాల నిర్మాణం మాత్రమే పూర్తికాగా, మిగిలినవి వివిధ దశల్లో నిర్మాణాలు నిలిచిపోవడంపై పరిశీలించారు. చేనేత పురి గ్రామంలో అర్ధాంతరంగా నిలిచిన గృహ నిర్మాణాల లబ్ధిదారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. దేశాయిపేటకు చెందిన పి.లక్ష్మీరమాదేవి కి గత కొంతకాలం క్రితం పక్కా గృహాన్ని ప్రభుత్వం మంజూరు చేయగా స్లాబ్ దశ వరకు ఆమె నిర్మించిన గృహాన్ని పరిశీలించారు. ఇప్పటివరకు రూ.1.10 లక్షల నగదు ఇచ్చినప్పటికీ పూర్తి చేయకపోవడంపై ఆరా తీశారు. కుటుంబంలో ఇద్దరు అనారోగ్యంతో బాధపడుతున్నారని, అందుకే నిర్మించలేకపోయామని ఆమె కలెక్టర్ కు వివరించారు. ఆర్థిక సమస్యలు మొదలవడంతో పనులు నిలిచిపోయాయని, ఇప్పుడిప్పుడే సమస్యలు తీరుతున్నాయన్నారు. రూ.1.50 లక్షలు ఉంటే గృహం పూర్తవుతుందని, త్వరలో నిర్మించుకుంటామని ఆమె వివరించారు. సమీపంలో నివాసం ఉంటున్న లబ్ధిదారులు మాకు తాగునీరు రావడంలేదని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. తాగునీటి సౌకర్యం కల్పిస్తే మరి కొంతమంది ఇక్కడ నివాసం ఉంటారని ఆయన దృష్టికి తెచ్చారు. తక్షణమే పైపులైన్లు మరమ్మతులు చేసి నీరు సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట ఆర్డిఓ టి చంద్రశేఖర్, గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వరరావు, డిఈ, ఏఈ లు, తహసిల్దార్, తదితరులు ఉన్నారు.



## మోర్ల రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు, టీడీపీ నేత అనగాని శివప్రసాద్ సూచనలతో అడవులదీవి పంచాయతీ మహమ్మదీయపాలెంలో ముస్లిం సోదరులకు అడవులదీవి టీడీపీ సీనియర్ నాయకులు మోర్ల రాంప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మోర్ల రాంప్రసాద్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మత సామరస్యానికి ప్రతీకగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు తన వంతుగా ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. రంజాన్ పర్వదినం శాంతి, సహనం, సేవా భావానికి ప్రతీక అని చెప్పారు. అన్ని మతాల వారు పరస్పర గౌరవంతో కలిసిమెలసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కూచిపూడి మోహనరావు, కేసన వెంకటేశ్వరరావు, షేక్ కరిముల్లా, బసవపున్నయ్య, ముస్లిం గ్రామ పెద్దలు అమీర్, ఖాసీం, బాజీ, జీలాని, సిరాజ్, సుభాని, మౌలాలి, హబీబుల్లా, నాగు, గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## జిల్లా పోటీల్లో మెరిసిన విద్యార్థినులు

వేటపాలెం, మేజర్‌న్యూస్ : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో వేటపాలెం మండల విద్యార్థినీలు ప్రతిభ కనబర్చారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సైన్స్ సెమినార్, క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని జి. నవ్య జ్యోతి ఫ్యాన్సీ డ్రెస్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించగా, దేశాయిపేట హైస్కూల్ విద్యార్థిని పింజల గాయత్రి సెమినార్ విభాగంలో తృతీయ స్థానం పొందింది.విజేతలకు జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ బహుమతులు అందజేశారు. అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థినీలను అభినందించారు.

# రైతుల చెంతకు డ్రిప్ ఆటోమేషన్



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు డ్రిప్ ఇరిగేషన్ ఆటోమేటెడ్ యంత్రాల పై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ శీట హార్టికల్చర్, తాడేపల్లి, ఆంధ్ర ప్రదేశ్ నుండి సిహెచ్ పుల్లా రెడ్డి, ఓ.ఎస్.డి టెక్నికల్, డి.రమేష్, ఓ.ఎస్.డి జనరల్ జిల్లా ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు, మార్కాపురం జిల్లా ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ పి.జెన్నమ్మ, ప్రకాశం జిల్లా జిల్లా ఉద్యాన అధికారి వైఎం ఎన్.వి ఎస్.గోపీచంద్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆటోమేషన్ ఆవశ్యకతను వివరించడం జరిగింది. పుల్ల రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా ఆధునిక వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం పాత్ర, నీటి ఎరువుల సమర్థ వినియోగం, సెన్సార్ల ఆధారంగా పంటల నిర్వహణ వంటి అంశాలపై ప్రాక్టికల్‌గా రైతులకు వివరణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, కృషి విజ్ఞాన కేంద్రం దర్శి జి.రమేష్, సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్, ఉద్యాన పరిశోధన స్థానం దర్శి ఠాగూర్ నాయక్, ప్రకాశం, మార్కాపురం జిల్లాల నుండి వచ్చిన ఉద్యాన అధికారులు, యం ఐడీసీ, యం.ఐ.ఎ.ఓ ఎమ్ఐ కంపెనీ డీసీఓ పాల్గొన్నారు.

## దుర్భాషలాడిన విఆర్ఓను వెంటనే సస్పెండ్ చేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఎలక్షన్ అధికారి ఆదేశాల మేరకు ఓటర్ లిస్టులో డోర్ నెంబర్ సరి చేయుటకు వెదుళ్ళపల్లి బూత్ నెంబర్ 37 బి ఎల్ ఓ వీఆర్వో దేగల సత్యనారాయణ ఫోన్ ద్వారా సమాచారము అందించుచుండగా వారు ఈ ఓటర్ లిస్ట్ కి మాకు సంబంధం లేదు మేము తాసిల్దార్ ఆదేశాల మేరకే నడుచుకుంటాము మీరు ఎవరు మాకు పని పురమాయించడానికి అని మహిళా అని కూడా చూడకుండా ఫోన్ లోనే బూతుల పురాణంతో తను ఇష్టను రాజ్యముగా దూషించడం జరిగినది. అంతేకాకుండా మీ డిప్యూటీ ఎంపీడీవో మమ్మల్ని ఏమి చేయలేరని హెచ్చరించారు. దీనిపై జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, మంగళవారం బాపట్ల మండలంలోని అందరూ గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారులు అందరూ కూడా మెమోరాండం సమర్పించడం జరిగినది. దీనిపై బాపట్ల మండలంలోని గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి సంఘం చర్చించి సదరు విఆర్ఓ పై విచారణ జరిపి కేసు నమోదు చెయ్యాలని, లేనిచో జిల్లా వ్యాప్తంగా కార్యాచరణ ఏర్పాటు చేసుకొని విఆర్వో దేగల సత్యనారాయణ పై కేసునమోదు, శాఖాపరమైన చర్యలు తీసుకునే వరకు ఉద్యమము కొనసాగిస్తామని గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం తెలిపారు. సమావేశంలో డి.దుర్గ దొరబాబు బాపట్ల మండలం పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షుడు కరిముల్లా బాపట్ల మండలం పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.



## పేస్ ఫెస్టినో 2కె26 పోస్టర్ విడుదల

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం పేస్ టెక్నికల్ ఫెస్టినోకి సంబంధించిన పోస్టర్‌ను కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, ఫెస్ట్ కన్వీనర్స్ డాక్టర్ ఎస్.గిరిబాబు, డాక్టర్ జి.గణేష్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ డాక్టర్ శ్రీ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఏప్రిల్ 11, 12న టెక్నికల్ ఫేస్ట్ స్పోర్ట్స్ నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా కళాశాల ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొని వాళ్ల సృజనాత్మకతను వెలికితీయాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే.రూప, అక్కేష్, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఈ పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నవోదయ ఫలితాలలో మెరిసిన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు ఆదర్శ హై స్కూల్ కు చెందిన పోతుగంటి విరాట్ మరియు వడ్లమూడి భార్గవ శ్రీనివాస్ నవోదయ విద్యాలయ సమితి 2026-27 విద్యాసంవత్సరానికి నిర్వహించిన 6 వ తరగతి ప్రవేశ పరీక్షలో ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీ పరీక్షలో వేలాదిమంది విద్యార్థులు పాల్గొనగా వీరిలో ఆదర్శ విద్యార్థులు ప్రకాశం జిల్లా స్థాయిలో 81 వ ర్యాంక్ మరియు 103 వ ర్యాంకులు సాధించడం గర్వకారణం అని పాఠశాల కరస్పాండెంట్ తోటకూర విజయభాస్కర్ అన్నారు. ఈ విజయానికి విద్యార్థుల యొక్క కృషి, పట్టుదలతో పాటు ఉపాధ్యాయుల నిబద్ధత, సమగ్ర బోధన మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహం ముఖ్య పాత్ర పోషించాయన్నారు. విద్యార్థి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే మా పాఠశాల ప్రత్యేకత అని భవిష్యత్తులో ఎక్కువ మంది విద్యార్థులు ఇలాంటి ఉన్నత స్థాయిలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నవోదయ విద్యాలయంలో ప్రవేశం పొందడం విద్యార్థి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడం వంటిదని ఇది గ్రామీణ విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో విజయాన్ని సాధించిన విద్యార్థులను మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 30న న్యాయవాదుల సంక్షేమ సంఘ ఎన్నికలు



రేపల్లె, మేజర్‌న్యూస్: న్యాయవాదుల సంక్షేమ సంఘ 2026 -27 సంవత్సర గాను ఈనెల 30వ తేదీన ఎన్నికలు జరుపుకున్నట్లు ఎన్నికల అధి కారి గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ మంగళవారం ప్రకటన తెలిపారు. ఈ ఎన్నికలను న్యాయవాదుల సంక్షేమ హాలు నందు ఉదయం 10:30 నుంచి సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాల వరకు న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, జాయింట్ సెక్రెటరీ, లైబ్రరీ సెక్రెటరీ, కోశాధికారి, క్రీడల సాంస్కృతిక కార్యదర్శి, మహిళా ప్రతినిధి, కార్యనిర్వహక సభ్యులు కొరకు ఎన్నికల నిర్వహి స్తామని తెలిపారు. కోశాధికారి ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మూడు మహిళా న్యాయవా దులకు కేటాయించామని తెలిపారు నామినేషన్లను ఈ నెల 23, 24 తేదీలలో ఉదయం 10:30 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు స్వీకరిస్తామని అలాగే 25వ తేదీన నామినేషన్ పరిశీలన ఉపసంహరణ సాయంత్రం నాలుగు గంటల వరకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఎన్నికలలో న్యాయ వాద మిత్రులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సహకరించి కృషి చేయాలని ప్రశాంత్ కోరారు.



## రైతన్న మీకోసం కరపత్రాలు పంపిణీ చేసిన శివప్రసాద్

రేపల్లె, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వాన్ని ప్రతి రైతుకు ఆర్థిక స్వావలంబన వరకు ప్రత్యేకమైన కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని చెన్నుపల్లివారిగ్రామంలో రైతన్న మీ కోసం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రైతు సంతోషంగా ఉంటే రాష్ట్రం సంతోషంగా ఉంటుందని ప్రతి రైతును సంతోష పెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకమైన కృషి చేస్తుందన్నారు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నియోజకవర్గంలో ఏ రైతు కూడా ఎలాంటి ఇబ్బందులు పడకూడదని ఎప్పటికప్పుడు అధికారులను ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేస్తూ రైతులు కావలసిన ఎరువులను కూడా అందుబాటులో ఉంచుతున్నారని తెలిపారు పండించిన పంటను దళారులకు అమ్ముకొని మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టి రైతులకు తగిన ఆదాయం వచ్చే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్తిరెడ్డి జయరామయ్య, వ్యవసాయ సహాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతి రైతు బిందు సేద్యం వైపు మొగ్గు చూపాలి

### మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రతి రైతు పంటల సాగుకు బిందు సేద్యం వైపు మొగ్గు చూపాలని, నీతి భద్రత కింద ప్రభుత్వం 90శాతం సబ్సిడీపై బిందు సేద్యం పథకం అమలు చేస్తుందని మండల ప్రత్యేక అధికారి సిహెచ్ శ్రీనివాసరావు రైతులకు సూచించారు. మండలంలోని పసుపుగల్లు గ్రామంలో జరుగుతున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో మంగళవారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ మైక్రో ఇరిగేషన్, మండల స్పెషల్ ఆఫీసర్ సిహెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ నీతి భద్రత కింద ప్రభుత్వం 90శాతం సబ్సిడీపై బిందు సేద్యం పథకం అమలు చేస్తుందని అదేవిధంగా రైతులు స్ప్రింక్లర్ ఇరిగేషన్ పథకాన్ని కూడా ఉపయోగించుకోవాలన్నారు. అదే విధంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గోపిచంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవన పంటలు సాగు చేస్తున్న ఉల్లి, మామిడి, కోకో కొబ్బరి రైతులకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎ.తిరుమలరావు, గ్రామ ఉద్యానవన సహాయకురాలు సువర్చల, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కె.రామాంజనేయులు, పి.హేమలత, రైతులు పాల్గొన్నారు.

## చింతలపాలెంలో 'రైతన్న మీకోసం'



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం చేపట్టినట్టు వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశం రైతులకు అందించడం జరిగిందన్నారు. గ్రామ రెవెన్యూ, పశుసంవర్ధక, వ్యవసాయ నాయకులు సేంద్రియ వ్యవసాయ మండల ఇంచార్జ్ పెద్దిరాజు, సేంద్రియ విభాగ సిబ్బంది, రైతులు రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొనడం రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.

## నర్సింగోలులో అంగారక అభిషేకం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నర్సింగోలు గ్రామంలో మంగళవారం కృష్ణ అంగారక చతుర్దశి సందర్భంగా అభిషేకాలు నిర్వహించినట్టు ఆలయ ప్రధాన అర్చకులు పివి రామయ్య శాస్త్రి ఆధ్వర్యంలో చేపట్టారు. కృష్ణ అంగారక చతుర్దశి సందర్భంగా సర్వ జనులకు వివాహ మాంగళ్య, ధన, రుణ,గృహ, భూ, ఆరోగ్యదోష పరిహారార్థం దేవాలయ అర్చకులచే విశేష అభిషేకాలు కార్యక్రమాలు నిర్వహించినట్టు అర్చకులు రామయ్య తెలిపారు.

## రేపు వల్లూరమ్మ దేవస్థానంలో పంచాంగ శ్రవణం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లూరమ్మ దేవస్థానం నందు ఉగాది పర్వదినం సందర్భంగా ఈనెల 19న గురువారం శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా వల్లూరమ్మ అమ్మవారికి ఉదయం 6 గంటలకు పంచామృత అభిషేకములు, ఎనిమిది గంటలకు సహస్రనామార్చన, 11 గంటలకు ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమం జరుగునని దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొజ్జ శ్రీనివాసులు, దేవాలయ కార్యనిర్వహణాధికారి బి.రమేష్ తెలిపారు. భక్తులందరూ అమ్మవారిని దర్శించుకొని ఉగాది పర్వదిన సందర్భంగా ఏర్పాటు చేయు పంచాంగ శ్రవణం ఆలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించి వల్లూరమ్మ కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

## రిమ్స్‌లో మెరుగైన వైద్యసేవలు

### క్యాజువాలిటీ వార్డులో ఐసియు తరహా పడకలు ఏర్పాటు
### సూపరింటెండెంట్ ఎస్.మాణిక్యరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో రోగులకు మరింత మెరుగైన అత్యవసర వైద్య సేవలు అందించేందుకు కేజువాలిటీ విభాగంలో ఐసీయూ తరహా పడకలను ఏర్పాటు చేశారు. ఈ పడకలను జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. మాణిక్యరావు ఆధ్వర్యంలో కేజువాలిటీ విభాగానికి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. మాణిక్యరావు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులకు తక్షణ చికిత్స అందించేందుకు ఆధునిక సౌకర్యాలు ఎంతో అవసరమని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఐసీయూ తరహా పడకలు



రోగులకు అత్యవసర సమయంలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. పాత పడకలను తొలగించి వాటి స్థానంలో ఈ కొత్త పడకలను ఏర్పాటు చేయడం ద్వారా రోగులకు సౌకర్యవంతమైన చికిత్స అందే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కేజువాలిటీ విభాగంలో రోగుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఈ పడకలు వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించడంలో సహాయపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ఎంఓ మాధవీలత, ఏఆర్ఎంవో సునీల్ గవాస్కర్, వైద్య సిబ్బందిజీజీహెచ్‌లో రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సౌకర్యాలను దశలవారీగా మరింత అభివృద్ధి చేస్తున్నట్లు ఆసుపత్రి అధికారులు తెలిపారు.

## నిర్లక్ష్యం వీడండి.. పనుల్లో పురోగతి పెంచండి

### ఉపాధి హామీ పథకం లక్ష్యాలను అధిగమించాలి
### టెక్నికల్ అసిస్టెంట్ల విస్తృత స్థాయి సమావేశంలో డ్వామా పిడి జోసెఫ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యసాధనలో, పనుల పురోగతిలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. జోసెఫ్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం ఒంగోలులోని జిల్లా కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన టెక్నికల్ అసిస్టెంట్లతో ఆయన విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, కూలీల మొబిలైజేషన్ మరియు క్షేత్రస్థాయి పనితీరుపై మండలాల వారీగా లోతైన విశ్లేషణ చేశారు. దీనిలో ముఖ్యంగా పనుల పురోగతి ఆశించిన స్థాయిలో లేని సి.యస్.పురం,





కొమరోలు, అర్ధవీడు, బి.పేట, దోర్నాల, కంభం, మార్కాపురం, కొనకనమిట్ల, కనిగిరి, గిద్దలూరు, చీమకుర్తి, దర్శి, దొనకొండ, కొండపి, కురిచేడు, మర్రిపూడి, మద్దిపాడు, ముండ్లమూరు, నాగులుప్పలపాడు, పొన్నలూరు, సంతనూతలపాడు, టంగుటూరు, తాళ్ళూరు, జరుగుమల్లి మండలాల టెక్నికల్ అసిస్టెంట్లపై ప్రాజెక్ట్ డైరెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వీరికి తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేసారు. క్షేత్రస్థాయిలో జరిగే పనులకు మరియు ఆన్లైన్ రిపోర్టులకు మధ్య ఎటువంటి వ్యత్యాసం కూలీల ఉండకూడదని, డేటా నమోదులో పారదర్శకత పాటించాలని సూచించారు. వేసవి దృష్ట్యా సంఖ్యను పెంచాలని, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు నిర్మల, బి. బసవ సుబ్బారావు, ఇతర కార్యాలయ సిబ్బంది. పాల్గొన్నారు.

## ఇమామ్, మౌజన్ల వేతనం విడుదలపై హర్షం

### చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన బడేనాయబ్ రసూల్



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముస్లిం మతపెద్దలు ఇమామ్,మౌజన్లకు పవిత్ర రంజాన్ కానుకగా వేతనాల కింద 45కోట్ల రూపాయలు విడుదల చేసినేందుకు హర్షం వ్యక్తంచేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మండలంలోని కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు, మండల టిడిపి సీనియర్ నేత షేక్ బడేనాయబ్ రసూల్(చంద్రపూర్,మహారాష్ట్ర) అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం విజయవాడలో జరిగిన ముస్లిం మైనారిటీల ఆత్మీయ ఇఫ్తార్ విందు సందర్భంగా హామీ ఇచ్చి కొన్ని గంటల్లోనే గౌరవ వేతనాలు విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ముస్లిం మైనారిటీ సోదరులపై ఉన్న అభిమానం ఆప్యాయతకు నిదర్శనమని అదేవిధంగా రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తూ అందులో భాగంగా ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి మైనారిటీల ఆర్థికాభివృద్ధికి కృషిచేస్తు ముస్లిం మైనారిటీలకు సముచిత స్థానం గౌరవం గుర్తింపు ఇస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు షేక్ బడేనాయబ్ రసూల్ అన్నారు.

## లింగసముద్రంలో అధికారుల ఇఫ్తార్ విందు

లింగసముద్రం, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా లింగసముద్రం లోని కెనరా బ్యాంకు మేనేజరు శేషగిరి, ఎస్సై జి. రాంబాబు స్థానిక ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.లింగసముద్రంలోని మసీదులో ఏర్పాటు చేసిన ఈ విందుకు బ్యాంకు అధికారులు, పోలీస్ సిబ్బంది ముస్లిం పెద్దలు, యువకులు, చిన్నారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఒక్కరిపై అల్లా ప్రేమ, కరుణ ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు



అధికారి మహేంద్ర, మరియు పోలీస్ సిబ్బంది ఆర్ఎంపీ వైద్యులు షేక్ షఫీ, రఫీ, జునేద్ పలువురు ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## శీలంవారిపల్లెలో 21 నుంచి ఆర్‌సిసి క్రికెట్ టోర్నమెంట్

### ప్రారంభించనున్న మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో శ్రీకోదండరామస్వామి అంకాలమ్మ పోలేరమ్మ గ్రామదేవతల ఉత్సవాల సందర్భంగా ఈనెల 21వ తేదీ శనివారం నుండి 28వతేదీ శనివారం వరకు కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు గ్రామపెద్దల సహకారంతో రాష్ట్రస్థాయి 23వ ఆర్.సి.సి.క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రికెట్ టోర్నమెంటును 21వతేదీ ఉదయం మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈపోటీల్లో ప్రథమ బహుమతి కదిరిప్రకాశరావు బ్రదర్స్ 75,116 రూపాయలు షీల్డ్, రెండవ బహుమతి మునగల వెంకటనారాయణరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి 45,116 రూపాయలు షీల్డ్, మూడవ బహుమతి కదిరిరత్నం కుమారుడు శివ 25,116 రూపాయలు షీల్డ్,నాలుగవ బహుమతి రావూరినారాయ్య కుమారులు 15,116 రూపాయలు షీల్డ్ అందజేయనున్నట్లు అదేవిధంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు వసతులు దాతలు గ్రామపెద్దలు సహకరిస్తున్నట్లు తెలిపారు. మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను యువత, క్రీడాకారులు, క్రీడాభిమానులు, గ్రామపెద్దలు, గ్రామస్తులు ప్రతిఒక్కరు పాల్గొని టోర్నమెంట్ విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్ నందు పాల్గొను జట్లు ఈనెల 20వతేదీ శుక్రవారం సాయంత్రంలోపు ఎంట్రీఫీజు 1000 రూపాయలు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా చెల్లించి జట్టుపేర్లు నమోదు చేసుకోవాలని వివరాలకు 9493355202, 7013898748 నెంబర్లకు ఫోన్ చేయగలరని టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు.

# కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు: జెసి

**సూర్యప్రతినిధి, మార్కాపురం**

గ్రామాలు, పట్టణాల్లో గ్యాస్ సిలిండర్ల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్లను హెచ్చరించారు. మంగళవారం మార్కాపురంలోని కలెక్టరేట్లో వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రస్తుతం గ్యాస్ పంపిణీ విధానం, లోటు పాట్లు, కొరత రాకుండా తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ ఆదేశాలను స్పష్టంగా వివరించారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించడం, ఎక్కువ రేట్లు అమ్మడం, నిల్వ చేయడం వంటివి చేయకూడదని తెలిపారు. వినియోగదారులు బుక్ చేసుకున్న సిలిండర్లను గ్రామాల్లో పంపిణీ చేస్తున్నప్పుడు డబ్బులు డిమాండ్ చేయకూడదని వివరించారు. అలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. నూటికి 95 శాతం మంది ప్రజలు సంతృప్తి చెందేలా చూడాల్సిన బాధ్యత డిస్ట్రిబ్యూటర్లదేనని స్పష్టం చేశారు.



గ్రామాల్లో 45 రోజులు, పట్టణాల్లో 25 రోజుల గ్యాప్‌తో ప్రజలు గ్యాస్ బుక్ చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఒక్కో సిలిండర్ ఉన్నవారు ముందుగా కాకుండా ఐదు రోజుల ముందు బుక్ చేసుకోవాలన్నారు. గ్యాస్ వినియోగదారులు స్పాట్ బుకింగ్ డిమాండ్ చేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి డి.అంకయ్య, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## బీటెక్ విద్యార్థినికి రూ. పదివేల ఆర్థిక సాయం

చీరాల, మేజర్‌న్యూస్ : ఉన్నత చదువులు చదువుకునే పేద విద్యార్థులకు బట్ట మోహన్ రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడు అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ బొట్ట మోహన్ రావు తెలిపారు. చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్సి చివరి సంవత్సరం చదువుతున్న గుత్తి లక్ష్మీప్రియ కు కంప్యూటర్ కొనుగోలు నిమిత్తం మంగళవారం రూ పదివేల ఆర్థిక సాయం అందించారు. దేవాంగపురి పంచాయతీలో గల గంగా భ్రమరాంబ సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయంలో ఈ ఆర్థిక సాయాన్ని అందించారు. అనంతరం అమెరికా వాస్తవ్యులు బట్ట తులసి శ్రీనివాసరావు అందించిన ఆర్థిక సహాయంతో 60 మందికి అన్నదానం చేశారు. అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గుత్తి పరంజ్యోతి, సీతారామయ్య, రోహిణి కుమార్, కమ్యూనిస్టు నాయకులు పృథ్వీ కోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## సంపత్‌నగర్‌లో ఇఫ్తార్ విందు

వేటపాలెం, మేజర్‌న్యూస్: రంజాన్ మాసం క్రమశిక్షణ దాతృత్వానికి ప్రతీక అని, సమాజంలో ప్రతి ఒక్కరూ మతసామరస్యంతో కలిసిమెలిసి జీవించాలని చీరాల నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వేటపాలెం మండలం సంపత్‌నగర్‌లో ముస్లిం సోదర సోదరీమణులకు మంగళవారం ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొన్న మద్దులూరి మహేంద్రనాథ్ స్వయంగా విందును వడ్డించి, వారితో కలిసి ఆరగించారు. కార్యక్ర మంలో స్థానిక నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## 21న ఉచిత కంటి వైద్యశిబిరం: టిడిపి నేతలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఈ నెల 21వ తేది శనివారం ఉదయం కనిగిరి పట్టణంలో అమరావతి గ్రౌండ్స్ నందు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్వర్యంలో జననీ చారిటబుల్ ట్రస్ట్ శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, మండల టిడిపి యువనేత,సిఎస్ పురం పంచాయతీ వార్డు మెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు తెలిపారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రముఖ కంటివైద్య నిపుణులచే వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆస్పత్రి నందు కంటి ఆపరేషన్లు చేయిస్తారని కంటి సంబంధిత వ్యాధిగ్రస్తులు మండల ప్రజలు ఉచిత కంటి వైద్యశిబిరం సద్వినియోగం





చేసుకోవాలని అన్నారు. మండలంలోని కంటి వ్యాధిగ్రస్తులు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కల్పిస్తున్న ఉచిత కంటి వైద్యశిబిరం సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా ఆపరేషన్ చేయించుకున్న వారికి కంటి అద్దాలు పంపిణీ చేస్తారని వైద్యశిబిరం హాజరయ్యేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, రేషన్ లేదా ఓటర్, ఆరోగ్యశ్రీ కార్డు జిరాక్స్ తీసుకుని కుటుంబసభ్యుల ఫోన్ నెంబరు తీసుకురావాలని కంటి వెలుగు అందించడం లక్ష్యంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు ఉపయోగించుకోవాలని చెరుకుపల్లె వెంకటరెడ్డి, మన్నేపల్లి కార్తీక్ తెలిపారు.



## ల్యాండ్ సర్వేపై వారం రోజుల వర్క్‌షాపు

వేటపాలెం మేజర్‌న్యూస్ : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో "అప్లికేషన్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టూల్స్ ఇన్ ల్యాండ్ సర్వే"పై వారం రోజుల వర్క్‌షాప్ ప్రారంభమైంది. కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులకు టోటల్ స్టేషన్, ట్రింబుల్, జియోమాక్స్, డీజీపీఎస్ వంటి ఆధునిక సర్వే పరికరాలపై శిక్షణ అందిస్తున్నారు.ప్రిన్సిపాల్ డా. కె. జగదీష్ బాబు మాట్లాడుతూ ల్యాండ్ సర్వేకు సివిల్ ఇంజినీరింగ్‌లో కీలక ప్రాధాన్యం ఉందని, విద్యార్థులు ఈ టూల్స్‌పై పట్టు సాధిస్తే మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు.కార్యక్రమంలో డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలి

**అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం రద్దుచేయాలి**

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వ్యతిరేకించాలని శాంతిని కాపాడాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉప్పుగుండూరులో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీకాంత్ మాట్లాడుతూ ఆయిల్, గ్యాస్, ఖనిజ సంపదలపై తమ ఆధిపత్యాన్ని దోచుకోవడానికి అమెరికా, ఇజ్రాయిల్ ఇరాన్ పై చేస్తున్నయుద్ధం పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న అమెరికా లొంగుబాటు వైఖరి దుర్మార్గమైన చర్య అని విమర్శించారు ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తో సహ అనేక నగరాలపై బాంబుల వర్షం కురిపించడంతో ఇరాన్ సుప్రీం నేతతో పాటు ఆ దేశానికి చెందిన పాలనా యంత్రాంగంలోని కీలక వ్యక్తుల ప్రాణాలు తీయడంతో పాటు విద్యార్థులను పిల్లలను బలితీసుకున్నారని విమర్శించారు. ఇరాన్ సైనికులతో పాటు అనేక మంది ఇరాన్ పౌరులు చనిపోయినట్లు రెడ్ క్రాస్ సంస్థ ప్రకటించిందన్నారు. ఈ పాటికే గ్యాస్, ఆయిల్ ధరలు పెరిగాయన్నారు. మరో నెల గడిస్తే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్ధమవుతుందన్నారు. ఈ నేపద్యంలో యుద్ధాన్ని ఆపి ప్రపంచశాంతిని కాపాడవలసిన అవసరం ఎంతైన ఉందన్నారు. మన వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే ఒప్పందాన్ని వెనక్కి తీసుకునే వరకు అందరు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.బసవపున్నయ్య, యు.వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాసరావు, కాకాని సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## మీ పాత పన్ను బకాయిలపై 50% వడ్డీ మినహాయింపు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తర్వుల మేరకు పురపాలక సంఘ పరిధిలోని ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ పరిపాలన శాఖ అమలు చేస్తున్న ప్రత్యేక రాయితీ పథకం ప్రకారం ఆస్తి పన్ను బకాయిలపై 50% వడ్డీ మినహాయింపు కల్పించబడినది.ఈ ప్రత్యేక అవకాశం 2026 మార్చి 31వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. కాబట్టి బాపట్ల పురపాలక పరిధిలోని గృహ యజమానులు, వ్యాపార స్థల యజమానులు తమకు ఉన్న ఆస్తి పన్ను బకాయిలను వెంటనే చెల్లించి ప్రభుత్వం కల్పించిన ఈ సువర్ణావ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రఘునాథ రెడ్డి మంగళ వారం ఒక ప్రకటనలో కోరారు. అలాగే పన్ను చెల్లింపులు మీసేవా కేంద్రాలు, పురమిత్ర (PuraMitra) jáÖ|t, CDMA వెబ్‌సైట్ లేదా పురపాలక కార్యాలయం ద్వారా సులభంగా చేయవచ్చని తెలిపారు. బకాయిలు ఉన్న వారు చివరి తేదీకి ముందే చెల్లించి 50% వడ్డీ మినహాయింపు ప్రయో జనాన్ని పొందాలని కమిషనర్ సూచించారు.



## అంగన్‌వాడీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఇంకొల్లు కార్యాలయం నందు ప్రాజెక్ట్ సమావేశం జరిగింది. సమావేశంలో ఇంకొల్లు సిడిపిఓ సులోచన రాణి మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించవలసిన టువంటి విధులు బాధ్యతలు గురించి వివరించారు. ఉమెన్స్ డే సందర్భంగా కార్యకర్తలకు లెమన్స్పూన్, బుక్ మైండ్ గేమ్ మ్యూజికల్ చైర్స్ క్విజ్ ప్రోగ్రాం మొదలైనవి ఆటలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వివిధ రంగాల లో రాణించిన మహిళలకు సన్మానం చేశారు. అంగన్వాడీ కార్యక్రమాల నిర్వహణ గురించి టి హెచ్ ఆర్ పంపిణీ గురించి మరియు ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం గురించి కి పర్మామెన్స్ ఇండికేటర్స్ గురించి అంగన్వాడీ కార్యకర్తలకు తగు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్లు వాణిశ్రీ, హిమబిందు, సుమలత, వాణి, ఉష పాల్గొన్నారు.

## 19న వసంత నవరాత్ర మహోత్సవం ప్రారంభం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకంలో స్వయంభూ కొవలసిన బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారు, శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 19 నుండి ఉగాది వసంత నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమాలు 19న ఉదయం ఐదు గంటల నుండి రాత్రి 9గంటల వరకు 28వ తేదీ వరకు నిత్యం పూజా కార్యక్రమంలో గ్రామోత్సవంతో ప్రారంభమై పవలింపు సేవ కార్యక్రమం వరకు వైభవంగా నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమంలో 19న పల్లకి సేవ పద్మ వాహనంపై, 20న హంస వాహనంపై, 21న వ్యాఘ్రవాహనంపై, 22న శేష వాహనం, 23న మయూర వాహనం, 24న సింహ వాహనం, 25న గజవాహనం, 26న నంది వాహనం, 27న అశ్వ వాహనంపై గ్రామ



ఉత్సవ కార్యక్రమం మేళ తాళాలతో వేదమంత్రా లతో వైభవంగా వసంత నవరాత్రులు నిర్వహి స్తారు. 28న పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిం పు జరుగుతుందని దేవస్థానం కార్యనిర్వహణాధి కారి అనిల్ కుమార్ తెలిపారు. ఈ వసంత మహోత్సవ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తుల అధిక సంఖ్యలో వచ్చి ఈ తొమ్మిది రోజులు స్వామివారికి నిత్యం పూజా కార్యక్రమాలు నిర్వహించి దర్శించుకుంటారు.

## వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలం వంకాయ లపాడు గ్రామంలోని ఆసరా వృద్ధాశ్రమంలో ఆంధ్రప్రదేశ్ బిజెపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ అమీన్ భాష రంజాన్ పండుగ సందర్భం నూతన వస్త్రాలు పం పిణీ చేశారు. రంజాన్ పండుగను అందరూ సుఖసంతోషాలతో జరుపు కోవాలని కోరారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు భవనం జయ లక్ష్మి , శ్రీనివాసరెడ్డి, రామమోహనరావు, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.



## వైసిపి నాయకుడు హఠాన్మరణం



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు మండలం లోని కోలలపూడి గ్రామానికి చెందిన వైఎస్‌ఆర్‌సిపి నాయకుడు ఎడవల్లి సుధాకర్ (47) మంగళవారం తెల్లవారుజామున హఠాత్తుగా మృతి చెందారు. సుధాకర్ కు అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో గుండె పోటు రావడం తో ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెంది నట్లు కుటుంబ సభ్యులు తెలి పారు. మృతుడు సుధాకర్ కు భార్య కళ్యాణి కుమారులు వెంకట మహేష్ మరి యు చరణ్ తేజ లు ఉన్నారు. సుధాకర్ ఆకాల మర ణం పట్ల మాజీ సర్పంచ్ కందిమళ్ళ వెంకటే శ్వర్లు, మాజీ సొసైటీ చైర్మన్ సూరగాని గంగారావు, బెజ వాడ స్వామి, సర్పంచ్ మోర పాకుల సతీష్ కుమా ర్, గౌడ సంఘం నాయకులు నివాళులర్పించారు.

# జె.వి.మోహన్‌రావుకు ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు



మార్టూరు, మేజర్‌న్యూస్: పరాభవ నామ సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఉగాది పురస్కారాల్లో భాగంగా, సామాజిక సేవ మరియు స్థిర వ్యవసాయ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ఎఫర్ట్ సంస్థ వ్యవస్థాపకుడు జె.వి. మోహన్ రావు, ఉగాది పురస్కారానికి ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత 40 ఏళ్లుగా ఎఫర్ట్ సంస్థ ద్వారా మోహన్ రావు, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ సుస్థిరత, సహజ వనరుల పరిరక్షణ, బాలల అభివృద్ధి, ఆరోగ్య రంగాల్లో అపారమైన సేవలు అందించారని కొనియాడారు. లక్షలాది రైతులకు శిక్షణ ఇచ్చి, ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచే విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా రైతు జీవనోపాధిని బలోపేతం చేశారని తెలిపారు.అలాగే, వేలాది ఎకరాల్లో పంటల వైవిధ్యీకరణ, నీటి సంరక్షణ చర్యలు, సహజ వనరుల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, గ్రామీణ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, మహిళా సంఘాల ప్రోత్సాహం వంటి అనేక సామాజిక కార్యక్రమాల్లో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు.ఎఫార్ట్ సంస్థ ఆధ్వర్యంలో వేలాది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేయడం, నీటి సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా జె.వి. మోహన్ రావు,కి ఉగాది పురస్కారం లభించడం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.

# తీర ప్రాంతంలోని రిసార్ట్స్‌లకు స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ లో భాగంగా తీర ప్రాంతంలోని రిసార్ట్స్ లకు ర్యాంకింగ్ ఇస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ అమలు తీరుపై తీర ప్రాంత మండలల్లోని వివిధ శాఖల అధికారులు, రిసార్ట్స్ యజమానులతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. బాపట్ల జిల్లా తీర ప్రాంతాలన్ని పర్యాటక రంగంగా అభివృద్ధిలోకి వస్తున్నాయని కలెక్టర్ చెప్పారు. ఈ నేపథ్యంలో స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ (పర్యావరణానికి హాని లేకుండా చేసే పారిశుద్ధ్య వ్యవస్థ) అమల్లోకి వస్తుందన్నారు. ఈ వ్యవస్థ అమలు తీరుపై గత నెలలో ఆయా శాఖల అధికారులు, రిసార్ట్స్ యజమానులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. ఈ ప్రక్రియ అమలు చేయడానికి అధికారులు, రిసార్ట్స్ యజమానులు సంసిద్ధం కావాలని మార్గనిర్దేశం చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రస్తుతం బాపట్ల జిల్లా పదో స్థానానికి చేరిందన్నారు. మరికొన్నింటిలో ఐదో స్థానంలో బాపట్ల జిల్లా నిలిచిందన్నారు. ఈ క్రమంలో సూర్యలంక, వాడరేవు, పాండురంగాపురం, రామాపురం బీచ్ ప్రాంతాలన్నీ పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందాలన్నారు. బాపట్ల జిల్లా తీర ప్రాంతంలోని 57 రిసార్ట్స్ లు పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి, ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా నిర్మూలించాలన్నారు. పర్యాటక ప్రాంతాలలో తాగునీటి సమస్య ఉండరాదని కలెక్టర్ చెప్పారు. ఆ ప్రాంతాలలో తాగునీటి సరఫరా సజావుగా సాగాలని, బహిరంగ మల, మూత్ర విసర్జన పూర్తిగా అరికట్టాలన్నారు. హోటల్స్, రిసార్ట్స్ లు ఈ నూతన విధానాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. పర్యాటక ప్రాంతం అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, డి ఎల్ డి వో లు, అనుబంధ శాఖల అధికారులు, రిసార్ట్స్ యజమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఇంటి నిర్మాణం చేయాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



ప్రభుత్వము ద్వారా వచ్చే వివిధ రకాల పథకాల ఆర్థిక సహాయం తో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ వి సి హాల్ నుండి జిల్లా పంచాయతీ అధికారి యల్.ప్రభాకరావు,గృహ నిర్మాణ సంస్థ పి డి వెంకటేశ్వరరావు లతో కలిసి జిల్లా లో జరుగుతున్న గృహ నిర్మాణం,ఆస్తి, ఇంటి పన్ను వసూలు, యూనిఫైడ్ సర్వే, వంటి అంశాల పై యం పి డి ఓ లు,గృహ నిర్మాణ సంస్థ ఈ ఈ లు,డి ఈ లు, ఏ ఈ ల లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వము ద్వారా వచ్చే వివిధ రకాల పథకాల ఆర్థిక సహాయం తో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని గృహ లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ చూచించారు.ఇండ్లు లేని వారికి ప్రభుత్వం మంజూరు చేసిన గృహ లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణాలు పూర్తి చేసుకొని విదంగా గృహ నిర్మాణ సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వము ఇంటి స్థలం తో పాటుగా ఇంటి పట్టా మంజూరు చేసిందని లబ్ధిదారులు ప్రభుత్వం అందజేసే పై కం తో పాటుగా ప్రభుత్వము అందించే వివిధ రకాల పథకాల అర్థక సహాయం ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.గృహ నిర్మాణం తో పాటుగా మరుగుదొడ్లు నిర్మాణం కోసం రూ.30 వేలు మరియు డ్వాక్రా సంఘం ద్వారా ఆర్థిక సహాయం వస్తుందని దాని సహాయం తో ఇంటి నిర్మాణం పూర్తిచేసుకోవాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్లు,సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గృహ నిర్మాణం పై మండలాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా లో జరుగుతున్న యూనిఫైడ్ సర్వ పెండింగ్ లేకుండా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# నేర నియంత్రణే లక్ష్యంగా పోలీసు అధికారులు పనిచేయాలి

**సూర్యప్రతినిధి, బాపట్ల**





30% రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో తగిన కార్యచరణ రూపొందించి ముందుకు సాగాలని పోలీస్ అధికారులను బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ హాల్లో జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ పెండింగ్ కేసుల పరిష్కారం పై ఎస్పీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్లో ఉన్న తీవ్రమైన సాధారణ కేసుల దర్యాప్తును వేగవంతముగా నిర్వహించాలని సూచించారు. ప్రాపర్టీ కేసుల్లో దొంగలించబడిన సొత్తు రికవరీ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో గంజాయి తదితర మాదకద్రవ్యాల అక్రమ రవాణా విక్రయాలను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. ఇందుకు ఆపరేషన్ వజ్రప్రహార్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదం, నాటు సారాయి తయారీ పై ఉక్కు పాదం మోపాలని సూచించారు. రౌడీ షీటర్లు, పాత నేరస్థుల కదలికలపై నిరంతరనిగా ఉంచాలని చెప్పారు. నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న పాత నేరస్తులను బైండోవర్ చేయాలని, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ద్విచక్ర వాహనదారులే గురువుతున్నారని హెల్మెట్ ధరిస్తే ప్రాణాపాయం నుంచి రక్షణ పొందవచ్చు అని, అందువల్ల వాహనదారుల్లో హెల్మెట్ వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్పీలు జగదీష్ నాయక్, ఎండి మోయిన్, ఎ శ్రీనివాసరావు, జిల్లా లోని సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## చలివేంద్ర బాలికకు నవోదయ ప్రవేశ పరీక్షలో జిల్లా స్థాయి ర్యాంక్



దర్శి, మేజర్‌న్యూస్: నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో చలివేంద్ర విద్యార్థి జిల్లా స్థాయిలో ర్యాంకు సాధించారు. డిశంబరు 13న జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షలో దర్శి మండలం చలివేంద్ర ప్రాథమిక పాఠశాల విద్యార్థిని పాశం అమృత జిల్లా స్థాయిలో 11 ర్యాంక్ సాధించింది. వంద మార్కులకు 95 మార్కులు సాధించి జిల్లా స్థాయి ర్యాంక్ సాధించడం పట్ల పాఠశాల హెచ్ఎం భవనం పద్మావతి, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు అభినందించారు. అమృత తల్లిదండ్రులు నాగలక్ష్మి హనుమంతరావు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఇరువురు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తున్నారు. అమృతకు ర్యాంకు రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు స్రవంతి ప్రసూనాంబ అమీనా బేగంను అభినందించారు. విద్యార్థిని ఉపాధ్యాయ సిబ్బందిని ఎంఈఓ కె.రమాదేవి అభినందించారు.



## పిహెచ్‌సిని సందర్శించిన డిఐఓ

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని పీహెచ్సీ వైద్యశాలను మంగళవారం డి ఐ ఓ సందర్శించారు. సోమవారం అరవ కాలనీకి చెందిన బాలుడు మృతి చెందిన ఘతనపై వారి కుటుంబ సభ్యులను అడిగి వివరాలు సేకరించారు. అనంతరం గ్రామంలోని పి ఎం పి క్లినిక్లను సందర్శించి ఘటనకు సంబంధించి వివరాలను సేకరించారు. అనంతరం వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యులు డాక్టర్ సురేష్ బాబు, వీఆర్వోలు , వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## పెరిదేపి, వెన్నూరు గ్రామాలలో 'రైతన్న మీకోసం'

కొండపి, మేజర్‌న్యూస్: రైతులు నీటి ఎద్దడిని తట్టుకునే మెట్ట పైరులను సాగు చేసుకోవాలని ఏడిఏ ఉషారాణి అన్నారు. మంగళవారం మండలంలోని పెరిదేపి, వెన్నూరు గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులకు కూలంకుషంగా తెలియజేశారు. ముఖ్యంగా ఈ సంవత్సరం వాతావరణంలో మార్పుల వల్ల వర్షాలు తక్కువగా నమోదు అవుతాయని తెలియజేశారు అదేవిధంగా పొగకు గ్రేడింగ్‌ను పరిచీలించి సాగు ఖర్చుల వివరాలు తెలుసుకొని పెట్టుబడి ఎక్కువగా అవుతుందని ప్రత్యామ్నాయంగా అపరాలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి వీ.మాల్యాద్రి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పియం కిసాన్ మూడవ విడత కింద డబ్బులు పడని రైతులు రైతు సేవా కేంద్రంలో అర్జీలు దాఖలాలు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెరిదేపి సర్పంచ్ గంటెనపల్లి మాచర్ల, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, చోడవరం సొసైటీ సీఈవో నాగార్జున, ఎఇఓ పి కుమార్, విఎఎ పవిత్ర, లింగరావు రైతులు పాల్గొన్నారు.




## సెంటర్ ఫర్ క్రియేట్ ఆర్ట్స్ ప్రారంభోత్సవ వేడుకలు



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో నిర్వహిస్తున్న సెంటర్ ఫర్ క్రియేట్ ఆర్ట్స్ (జజూా) 16వ వార్షిక ప్రారంభోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను పెంపొందించి వివిధ కళలలో నైపుణ్యం పెంపొందించుకొనుటకు సీసీఏ ఉపయోగపడుతుందని బాపట్ల ఎడ్యుకేషన్ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు డాన్స్ , సింగింగ్, ఆర్ట్స్ మరియు డ్రమెటిక్స్ మొదలగు విభాగాలలో నైపుణ్యం ప్రదర్శించి అందరినీ అలరించారు . జాయింట్ సెక్రెటరీ దొడ్డపనేని వెంకయ్య చౌదరి మాట్లాడుతూ కల్చరల్ ఈవెంట్స్ లో పాల్గొనడం వలన విద్యార్థులలో లీడర్ షిప్ క్వాలిటీస్ టీం వర్క్ పెంపొందుతుందని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ సాంకేతిక విద్యతో పాటు సాంస్కృతిక మరియు సామాజిక కార్యక్రమాలు పాలు పంచుకొనడానికి కళాశాల సర్వతో ముఖాభివృద్ధిగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంనకు సెక్రటరీ మానం నాగేశ్వరావు, ట్రెజరర్ శ్రీ కోటా వీరబ్రహ్మయ్య, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి. నిరంజన్ బాబు , సిసిఎ స్టాఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ కే రాజేంద్ర పాల్గొని విద్యార్థులను అభినందించారు.